కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ మంగళవారం 25 మార్చి 2025

సంపుటి: 14, సంచిక: 352 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## విచారణకు హాజరైన యాంకర్ శ్యామల

### బెట్టింగ్స్ యాప్‌ను ప్రమోట్ చేసినందుకు ఎఫ్ఐఆర్



హైదరాబాద్ మార్చి 24(నిఘా న్యూస్): బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేసినందుకు పలువురి యూట్యూబర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యాంకర్ శ్యామల న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు శ్యామల. అయితే విచారణకు ..మిగతా 2లో



## స్థానిక సంస్థల ఎన్నికకు షెడ్యూల్

ఏప్రిల్ 23న పోలింగ్, 25న ఫలితాలు 2



## ఫోన్ టాపింగ్ కేసులో... శ్రవణ్ రావును అరెస్టు చేయొద్దు

విచారణకు హాజరు కావాలని సుప్రీం ఆదేశం 2



# 2029 కల్లా... పేదరిక నిర్మూలన

## సాయం అందించే చేతులకు వేదిక పీ4

- మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం
- గ్రామ, వార్డు సభల ద్వారా లబ్ధిపొందే వారి ఎంపిక
- పేదలకు అండగా నిలిచేవారు మార్గదర్శకులు
- లబ్ధి పొందేది బంగారు కుటుంబం
- సంపన్నులు పేదలను ఒకే చోట చేర్చడమే లక్ష్యం
- ఉగాది సందర్భంగా పీ4 ప్రారంభం
- సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి మార్చి 24 (నిఘా న్యూస్): ఉగాది సందర్భంగా అమరావతిలో పీ4 ప్రారంభం అవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సాయం అందించే చేతులకు వేదిక పీ4 అని అన్నారు. సంపన్నులు - పేదలను ఒకేచోటకు చేర్చడమే దీని లక్ష్యమని తెలిపారు. ఎన్నారైలతో సహా స్వచ్ఛందంగా ఎవరైనా ముందుకురావొచ్చని కోరారు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్ పీ4 పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీ4 విధానానికి తుదిరూపు ఇచ్చారు. పేదలకు అండగా నిలిచేవారు మార్గదర్శకులని, లబ్ధి పొందేది ..మిగతా 2లో






## న్యాయవ్యవస్థలో... జవాబుదారీతనం పెరగాలి

### నోట్ల కట్టల కేసులో అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

### సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ మార్చి 24(నిఘా న్యూస్): అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్ల కట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. దీనికి ముందు, జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమల్లో ..మిగతా 2లో

## కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

మూల్యాంకనంలో నాణ్యత లేదని పిటిషన్

పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు నోటీసులు

## ఏపీ ఉద్యోగులకు బకాయిల విడుదల

రూ. 6,200 కోట్లు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశం 2

## ఎంపీలకు భారీగా పెరిగిన వేతనాలు

కనీసం నెలకు లక్ష పెంచిన కేంద్రం

ఎంపీల పెన్షన్ కూడా భారీగా పెంపు 2

## కాంగ్రెస్ పెద్దలతో... మంత్రివర్గ విస్తరణపై చర్చలు

రాహుల్ గాంధీ ఖర్గే తదితరులతో సీఎం రేవంత్, భట్టి భేటీ

కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నివేదికపైనా సమీక్ష



2

## కేసీఆర్‌ను భర్తరఫ్ చేయండి

### నియోజకవర్గ సమస్యలను పట్టించుకునే వారు లేరని ఏకరువు

### సీఎం, గవర్నర్లకు గజ్వేల్ కాంగ్రెస్ నేతల ఫిర్యాదు



తూప్రాన్ మార్చి 24 (నిఘా న్యూస్):: మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకొనె నాధుడు లేదని గత నాలుగు రోజుల నుండి గజ్వేల్ కేంద్రంగా పాదయాత్రను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, తూప్రాన్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు. గజ్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపొంది ప్రయోజనం లేదని కేసీఆర్‌పై హైదరాబాదులోని రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ..మిగతా 2లో



## పల్లెల్లో పడకేసిన పాలన

### సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు


### పల్లెల దుస్థితిపై కేటీఆర్ మండిపాటు

హైదరాబాద్ మార్చి24 (నిఘా న్యూస్): కాంగ్రెస్ పాలనలో పల్లెన్నీ పట్టించుకునే నాథుడే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు. అమ్మ పెట్టదు, అడుక్క తిననివ్వదు అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయని ధ్వజమెత్తారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని దీంతో గ్రామాల ..మిగతా 2లో

## ఎంఎంటీఎస్ ఘటన అత్యంత బాధాకరం

మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకు: హరీశ్‌రావు 2

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు



### త్వరలోనే భూముల విలువ పెంపు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్ మార్చి24 (నిఘా న్యూస్): ఎల్ఆర్ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు వంద శాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు మార్చ్ 31 వరకు ఉందని.. ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు. త్వరలో ..మిగతా 2లో

## పార్లమెంట్‌లో అరకు కాఫీ స్టాల్

ప్రారంభించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

హాజరైన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ మార్చి 24(నిఘా న్యూస్): ఇకపై పార్లమెంట్‌లో ఎంపీలంతా అరకు కాఫీని రుచిచూసేలా స్టాల్‌ను ప్రారంబించారు. ఇందుకోసం సోమవారం క్యాంటీన్ సంగం-1లో అరకు కాఫీ స్టాల్‌ను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు. కేంద్ర గిరిజన శాఖ మంత్రి ..మిగతా 2లో






## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌పై సీఎం రేవంత్ సమీక్ష

### సహాయకచర్యల పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారి

హైదరాబాద్ మార్చి 24(నిఘా న్యూస్): ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిట్కెనింగ్ ..మిగతా 2లో

# కాంగ్రెస్ పెద్దలతో మంత్రివర్గ విస్తరణపై చర్చలు



**న్యూఢిల్లీ మార్చి 24(నిఘా న్యూస్):** కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తదితరులు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ముఖ్య నేతలు ఢిల్లీలోని ఇందిరాభవన్‌లో ఆ పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. ఢిల్లీకి వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఉన్నారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, కేబినెట్ విస్తరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించించినట్లు సమాచారం. మరోవైపు, తెలంగాణలో అమలవుతున్న కార్యక్రమాల పైనా ఏఐసీసీ అధిష్ఠానంలోని పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అమలు చేసినవి, పెండింగ్ లో ఉన్నవాటిపై ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలుసతోంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేస్తోందని వివరించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల పందేరంపై ఢిల్లీ పెద్దలకు వివరించినట్లు తెలుస్తోంది. ఏడాదికి పైగా ఈ అంశం పెండింగ్‌లో ఉంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాక ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే మీనాక్షి నటరాజన్ రాష్ట్ర వ్యవహారాలను ఆకళింపు చేసుకుని పెద్దలకు నివేదిక అందించారని అంటున్నారు.



## కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు అసెంబ్లీలో ఆమోదం

**అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు**

**పట్టుబట్టి కార్పొరేషన్ సాధించిన కూనంనేని**

**సహకరించిన మంత్రులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే**

**కొత్తగూడెం,మార్చి 24(నిఘా న్యూస్):** కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీతోపాటు సుజాతనగర్ మండల పరిధిలోని ఏడు గ్రామపంచాయతీలు కలుపుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం లభించింది. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఈమేరకు రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు. కార్పొరేషన్ ఏర్పాటు బిల్లుకు ఆమోదం తెలపడంతో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆనందం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకు, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పటిల్కు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఆమోదం లభించడంతో గవర్నర్ ఆమోదంతో త్వరలో గెజిట్ విడుదల కానుంది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే కార్పోరేషన్ ఏర్పాటు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేసి సాధించానని, కొద్ది రోజుల్లోనే కొత్తగూడెం ప్రాంతం నగరాలకు తీసిపోని విధంగా అన్ని రంగాల్లో అవృద్ధి సాధిస్తుందని తెలిపారు. కార్పోరేషన్ ఏర్పాటు వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రజల ఆస్తులకు సరైన విలువ పెరుగుతుందన్నారు. ఇప్పటికే పారిశ్రామికంగా అభివృద్ధి సాధిస్తున్న కొత్తగూడెం ప్రాంతం మరిన్ని పరిశ్రమల ఏర్పాటు దారులు ఏర్పడతాయని తద్వారా ఉద్యోగ, ఉపాది అవకాశాలు మెరుగుపడతాయని, జిల్లాలో విస్తారంగా ఉన్న బొగ్గు, విద్యుత్, అటవీ, ఖనిజ సంపద ఆదారిత పరిశ్రమల ఏర్పాటు వేగవంతం కానుందన్నారు. ఎప్పటినుంచో నిలిచిపోయిన పాల్వంచ ఎన్నికలకు అడ్డంకులు తొలిగిపోయాయని తెలిపారు. గెలిసిన 15 నెలల కాలంలోనే కార్పొరేషన్ సాధించి నియోజకవర్గ ప్రజలకు గెలుపు ఫలాలు అందించడం పట్ల అన్నివర్గాల్లో హర్షం వ్యక్తం అవుతోంది. కార్పొరేషన్ ఏర్పాటుకు నిరంతరం కృషి చేసిన శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావుకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ సాబీర్ పాషా కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంఎంటీఎస్ ఘటన అత్యంత బాధాకరం

**మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకు: హరీశ్‌రావు**



**హైదరాబాద్ మార్చి 24 (నిఘా న్యూస్):** మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట మహిళలపై దాడులు, అత్యాచారాలు జరగటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న ఎంఎంటీస్ రైలు యువతిపై అత్యాచారయత్నం జరగటం, యువతి రైలు నుంచి దూకడం అత్యంత విచారించతగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర రాజధానిలో ఇలాంటి దారుణాలు జరుగుతుంటే, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, రైల్వే సిబ్బంది ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. ఆ కీచకుడి నుండి తనను తాను కాపాడుకోవడం కోసం రైలు నుంచి దూకి తీవ్రంగా గాయపడి, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ ఆడబిడ్డ దీన స్థితికి ఎవరు బాధ్యులు? ఇందిరమ్మ రాజ్యంలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటన్నారు. గతేడాదితో పోలిస్తే, ఈ ఏడాదిలో అత్యాచారం కేసులు 29 శాతం పెరుగుదలతో 2945 కేసులు నమోద్కెనట్లు సాక్షాత్తు డీజీపీ ప్రకటించారని గుర్తుచేశారు. అంటే సగటున ప్రతి నెలా 250 అత్యాచార కేసులు నమోదవుతున్న దారుణమైన పరిస్థితి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రతీ రోజూ రాష్ట్రంలో మహిళలు అత్యాచారాలు, హత్య, వేధింపులకు గురవుతుంటే ప్రభుత్వం చేతులు ముడుచుకు చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో దారుణంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాంతి భద్రతలు పడిపోవడానికి మీ చేతగాని పాలనే కారణమని ఆరోపించారు. ఇప్పటికైనా మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్‌చేశారు.

## ఎంపీలకు భారీగా పెరిగిన వేతనాలు

**కనీసం నెలకు లక్ష పెంచిన కేంద్రం**

**ఎంపిల పెన్షన్ కూడా భారీగా పెంపు**

**న్యూఢిల్లీ మార్చి 24(నిఘా న్యూస్):** పార్లమెంటు సభ్యుల వేతనాలను భారీగా పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే రోజువారీ భత్యాలను, ఎంపిల పెన్షన్లు కూడా భారీగానే పెంచారు. ఈ మేరకు నోటిపికేసన్ విడుదలయ్యింది. ఇప్పటికే ఎంపిల జీతభత్యాలపై విమర్శలు వస్తున్నా మరోమారు జీతాలను పెంచడం విశేషం. ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా ఎంపీల జీతాన్ని దాదాపు 24శాతం మేర పెంచారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ%ఎ% సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లను కూడా%స్త్ర% కేంద్రం పెంచింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ.1.24లక్షలకు పెరగనుంది. సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ.2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు అందులో పేర్కొంది. మాజీ పార్లమెంటు- సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పెంచిన ఈ వేతనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపజేస్తున్నట్లు తెలిపింది. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకని ఈ పెంపును వర్తింప చేశారు. దీంతో ఖజానాపై భారీగానే భారం పడనుంది.

## పార్లమెంట్‌లో అరకు కాఫీ స్టాల్

మొదటి పేజీ తరువాయి...

జువల్ ఓరం, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో పాటు కూటమి ఎంపీలంతా అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అవకాశం ఇవ్వడంతో పార్లమెంట్ ఆవరణలో అరకు కాఫీ స్టాల్ అందుబాటులోకి వచ్చింది. 2 కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వడంతో సంగం 1, 2 కోర్ట్ యార్డ్ వద్ద ఈ స్టాల్స్ ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించి సోమరవారం నుంచి కాఫీ స్టాల్స్ అందుబాటులోకి వచ్చాయి.కాఫీ స్టాల్స్ ప్రారంభం కోసం రెండ్రోజుల ముందే గిరిజన కోఆపరేటివ్ సొసైటీ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. ఏపీ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కూడా అక్కడే ఉన్నారు. అరకు కాఫీకి ఈ స్థాయి గుర్తింపు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఏపీ గిరిజనుల కష్టాన్ని ప్రపంచం గుర్తించబోతున్నందుకు గర్వంగా కూడా ఉందని తెలిపారు. గిరిజనలకు ఉపాధి కల్పించి, వారి కాఫీని ప్రమోట్ చేయడానికి చంద్రబాబు నిర్ణయం మేరకు ఇక్కడ కాఫీ స్టాల్ ఏర్పాటు చేశామని మంత్రి రామ్మోమన్ నాయుడు తెలిపారు. ఈ కాఫీ రుచి చాలా బాగుందని కేంద్రమంత్రి కిరణ్ రిజు తెలిపారు. మంత్రి పీయూష్ గోయల్ కూడా అరకు కాఫీని అభినందించారు. మనమంతా ఈ కాఫీని ప్రమోట్ చేయాలన్నారు. అరకు కాఫీ కోసం చంద్రబాబు ఇప్పటికే ఎక్కడికి వెళ్లినా ప్రమోట్ చేస్తున్నారు.

## ఫోన్ టాపింగ్ కేసులో... శ్రవణ్ రావును అరెస్టు చేయొద్దు

**విచారణకు హాజరు కావాలని సుప్రీం ఆదేశం**



**న్యూఢిల్లీ మార్చి 24(నిఘా న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్ రావుకు ఊరట లభించింది. విదేశాల నుంచి భారత్ వచ్చేందుకు ఆయనను అరెస్ట్ చేయకుండా సుప్రీం కోర్టు మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సుప్రీం నుంచి ఊరట లభించడంతో ఈవారం చివర్లో శ్రవణ్ రావు హైదరాబాద్ రానున్నారు. అయితే పోలీసుల విచారణకు హాజరుకావాలని, విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశించింది. శ్రవణ్ రావు 48 గంటల్లో శ్రవణ్ రావు ఇండియాకు వస్తారని సీనియర్ న్యాయవాది దామ శేషాద్రి నాయుడు కోర్టుకు తెలిపారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌పై సోమవారం సుప్రీంలో విచారణకు రాగా, శ్రవణ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. ఈ క్రమంలో శ్రవణ్‌కు సుప్రీం స్వల్ప ఊరట కల్పిస్తూ శ్రవణ్‌పై కఠిన చర్యలు తీసుకోవద్దంటూ ఆదేశాలు ఇచ్చింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని శ్రవణ్‌కు సుప్రీం ఆదేశించారు. కచ్చితంగా విచారణకు హాజరుకావాల్సిందే అని స్పష్టం చేసింది. విచారణ నిమిత్తం అమెరికా నుంచి భారత్‌కు వచ్చేందుకు శ్రవణ్‌ను అరెస్ట్ చేయకుండా సుప్రీం మధ్యంతర రక్షణ కల్పించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్యూరోకాట్‌లో హైకోర్టు న్యాయమూర్తుల అక్రమ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో శ్రవణ్ రావు నిందితుడిగా ఉన్నారు. తెలంగాణ హైకోర్టులో ముందుస్తు బెయిల్ కోసం పిటిషన్ వేయగా, అందుకు ధర్మాసనం నిరాకరించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం కోర్టును శ్రవణ్ రావు ఆశ్రయించారు. దీంతో జస్టిస్ బి.వి నాగరత్నతో కూడిన ధర్మాసనం ముందు పిటిషన్ విచారణకు వచ్చింది. శ్రవణ్‌ను అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పించాలని న్యాయస్థానాన్ని కోరారు. ఇక 48 గంటల్లో శ్రవణ్ అమెరికా నుంచి భారత్‌కు చేరుకుంటారనే విషయాన్ని కూడా కోర్టుకు తెలియజేశారు. పోలీసులు ఏమైనా చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని కోర్టు ప్రశ్నించగా, అలాంటిదేమీ లేదని తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు.



## ఎస్ఎల్‌బిసి టన్నెల్‌పై సీఎం రేవంత్ సమీక్ష

మొదటి పేజీ తరువాయి...

వాల్ కదుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది. రిట్కెనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికి తీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## న్యాయవ్యవస్థలో... జవాబుదారీతనం పెరగాలి

మొదటి పేజీ తరువాయి...

ఉంటుందని తెలిపింది. ఈనెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలన మైంది. అగ్నిప్రమాదం జరిగి సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్భంగా స్టోర్‌రూమ్‌లో కాలిన నోట్ల కట్టలు కనిపించిన వీడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్, ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ వీడియోతో సహా తన నివేదికను సీజెఐ సంజీవ్ ఖన్నాను అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీని సీజెఐ నియమించారు. కాగా, తనకు కానీ, తన కుటుంబ సభ్యులకు కానీ ఈ నోట్ల కట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికకు షెడ్యూల్

**ఏప్రిల్ 23న పోలింగ్, 25న ఫలితాలు**

**హైదరాబాద్ మార్చి 24(నిఘా న్యూస్):** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల్కెంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామి నేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. అదే నెల 23న పోలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.

## విచారణకు హాజరైన యాంకర్ శ్యామల

మొదటి పేజీ తరువాయి...

వచ్చిన యాంకర్ నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఒక సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాంకర్ శ్యామలపై పంజాగుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణకు రావాల్సిందిగా గతంలో పోలీసులు ఒకసారి నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసులకు ఆమె స్పందించలేదు. ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు. అలాగే క్వాష్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు. ఆమెకు ముందస్తు బెయిల్ ఇచ్చారు. శ్యామలను అరెస్టు చేయవద్దని, నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. అలాగే సోమవారం పోలీసుల ఎదుట విచారణకు హాజరు కావాలని హైకోర్టు చెప్పిన నేపథ్యంలో ఉదయమే శ్యామల విచారణకు వచ్చారు.

## కేసీఆర్‌ను భర్తరఫ్ చేయండి

మొదటి పేజీ తరువాయి...

కలసి గజ్వేల్ నియోజకవర్గం ప్రజల సమస్యలపైన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ పాదయాత్రలో నియోజకవర్గ నాయకులు గంగుమళ్ల ఎలక్షన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, తూప్రాన్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పల్లెర్ల రవీంద్ర గుప్తా, పెయింటర్ శ్రీనివాస్, మామిండ్ల కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, జింక మల్లేష్, మెట్టెల ఆంజనేయులు యాదవ్, లకాని, నియోజకవర్గ, మండలాల, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భారీ ఎత్తున తరలి వెళ్లారు.

## పల్లెల్లో పడకేసిన పాలన

మొదటి పేజీ తరువాయి...

ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒకవైపు తాగునీరు, మరోవైపు విద్యుత్ కోతలు ప్రజలను వెంటాడుతున్నాయని అన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే అదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## 2029 కల్లా... పేదరిక నిర్మూలన


మొదటి పేజీ తరువాయి...

బంగారు కుటుంబం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనున్నదని తెలిపారు. 2029 కల్లా పేదరికాన్ని నిర్మూలించాలనేది ప్రభుత్వ సంకల్పమని సీఎం స్పష్టం చేశారు. సంపన్నులు-పేదలను ఒకే చోటకు చేర్చడమే లక్ష్యంగా పీ-4 విధానాన్ని రూపొందించినట్లు చంద్రబాబు తెలిపారు. అ విధానంలో భాగస్వాములు కావడానికి ఎన్నారైలతో సహా ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు రావొచ్చన్నారు. ఈ విధానం అమలు తీరుపై సీఎం స్పష్టత ఇచ్చారు. పీ4 అమల్లో భాగంగా తొలుత గ్రామ, వార్డు సభల ద్వారా లబ్ధిపొందే కుటుంబాల జాబితా రూపొందిస్తారు. ఉగాది పండుగ రోజు అమరావతిలో పీ-4 విధానాన్ని ప్రారంభించనున్నట్లు సీఎం చెప్పారు. పేదరిక నిర్మూలన కోసం ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పథకాలకూ ఎలాంటి సంబంధం లేదని చంద్రబాబు తెలిపారు.

## కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

**మూల్యాంకనంలో నాణ్యత లేదని పిటిషన్**

**పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు నోటీసులు**



**హైదరాబాద్ మార్చి 24(నిఘా న్యూస్):** గ్రూప్-1 అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జక్టులుంటే 12 సబ్జక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు. మూడు భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు. ఒకే మాధ్యమంలో నిపుణుల్కెన వారితో రెండు భాషల పేపర్లు దిద్దించచారని దీంతో మూల్యాంకణంలో నాణ్యత కొరవడిందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను, గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ క్రమంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్లు తెలిపారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు, టీ-జీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్స్‌పై తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈనెలలోనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలతో పాటు- గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్ 1 మెయిన్స్, గ్రూప్-2 రాత పరీక్షల మార్కులు విడుదలయ్యాయి. అలాగే మార్చి 14న గ్రూప్-3 ఫలితాలను కూడా విడుదల చేసింది. అలాగే గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇక 1,365 గ్రూప్-3 సర్వీస్‌ల పోస్టుల భర్తీ కోసం రాత పరీక్షలు నిర్వహించింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 రాత పరీక్షలు జరిగాయి. ఈనెల 14న గ్రూప్-3 ఫలితాలను టీ-జీపీఎస్సీ విడుదల చేసింది.

## ఏపీ ఉద్యోగులకు బకాయిల విడుదల

**రూ. 6,200 కోట్లు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశం**

**అమరావతి మార్చి 24(నిఘా న్యూస్):** ఏపీ కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబుబు అందించింది. ఉద్యోగుల బకాయిలను వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్టు ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం రూ. 6,200 కోట్లు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిధులు విడుదల అవుతున్నాయి. నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయి మంగళవారం లేదా బుధవారం సాయంత్రానికి పూర్తి స్థాయిలో నిధులు విడుదల అవుతాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. బకాయిలు జమ అవుతున్నాయని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నేతలు ఈ మేరకు ధృవీకరించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల విడుదలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సుమారు రూ. 6,200 కోట్లు చెల్లించాలని సీఎం నిర్ణయించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. సీపీఎస్, జీపీఎఫ్, ఏపీజీఏఐ కింద ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ రూ.6,200 కోట్లు విడుదల చేసింది. కాగా జనవరిలోనూ రూ.1,033 కోట్ల బకాయిలను ప్రభుత్వ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం చెల్లించిన సంగతి తెలిసిందే. కాగా దీనిపై ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్ల పెండింగ్ బకాయిలకు సంబంధించి నిధులు విడుదల చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలివ్వడంపై ఏపీ జేఏసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాల నాయకులు ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

మొదటి పేజీ తరువాయి...




భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ- సర్వేయర్‌ను నియమిస్తామని అలాగే ల్కెసెన్డ్ సర్వేయర్లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది ల్కెసెన్డ్ సర్వేయర్లు ఉన్నారని వీరికి శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు. సాదాబ్కెనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు. పాత దరఖాస్తులలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం తరస్కరించిందని దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్పిలేట్ ఆథారిటిలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని, మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. రూరల్ ఏరియాకు సంబందించి కేంద్రం ఇంకా ఎలాంటి క్లారిటీ- ఇవ్వలేదని పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపై మంత్రి పొంగులేటి స్పష్టత ఇచ్చారు. తనకు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి మధ్య ఎలాంటి సమస్య లేదని చెప్పారు. అనిరుధ్ రెడ్డితోనే కాకుండా ఇతర ఏ ఎమ్మెల్యేతో కూడా విభేదాలు లేవని వివరణ ఇచ్చారు.

# పల్లెబాటలో ఎమ్మెల్యే బలరామకృష్ణ

### అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యం

### కూనవరం గ్రామంలో ఇంటింటా పర్యటన



**కోరుకొండ, మార్చి 24 (నిఘా న్యూస్):** సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అడుగులు వేస్తున్నారు. ఎన్నికలకు ముందు ఎలాగైతే నిత్యం ప్రజల్లో మమేకమవుతూ తిరిగారోఎమ్మెల్యేగా కూడా మీ వాడిని అని చాటి చెబుతూ నిత్యం ప్రజల్లోనే తిరుగుతున్నారు. సోమవారం చేపట్టిన పల్లెబాట కార్యక్రమంతో మళ్లీ జనంతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ కూటమి నేతలతో కలిసి ప్రతి ఇంటిని టచ్ చేస్తూవారి సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్రగా సాగారు. గ్రామంలో ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అలాగే గ్రామంలో జనవాణిని నిర్వహించి అక్కడికక్కడే అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించదగిన సమస్యలను పరిష్కరించారు. కొన్ని సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. పెద్ద సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హామీ ఇచ్చారు. అనారోగ్యంతో బాధ పడుతున్న పలువురికి నేనున్నాను అంటూ భరోసా కల్పించి ఆర్థిక సహకారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ మా ప్రతి అడుగు ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాను ఎమ్మెల్యేగా గత పాలకుల మాదిరిగా కాకుండా అవినీతికి తావులేని పాలనను అందిస్తున్నట్లు తెలిపారు. గడచినా పది నెలల్లో అభివృద్ధి అంటే ఇలా ఉండాలని చూపించే విధంగా అనేక అభివృద్ధి పనులను నియోజకవర్గానికి తీసుకురావడం జరిగిందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, తదితర అన్ని రంగాల్లోనూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొచ్చానన్నారు. ఐటిఐ కళాశాల, అలాగే డిగ్రీ కళాశాలలు, రహదారుల నిర్మాణం, ఇలా అనేక సౌకర్యాల కల్పనకు అడుగులు వేయడం జరిగిందన్నారు. రైతాంగానికి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించడానికి ఎత్తిపోతల పథకాల ప్రక్షాళనకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో రక్షిత మంచినీటిని అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తమ హయాంలో ఈ ఐదేళ్లలో చేసే అభివృద్ధి, 30 ఏళ్లు గుర్తుండిపోయేలా నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే టాప్ లో నిలబెడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణం

### ఉప్పల్ గౌడ సంఘం నాయకులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే



**ఉప్పల్, మార్చి 24 (నిఘా న్యూస్):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని సైనిక్ పురి లోని తన నివాసంలో ఉప్పల్ గౌడ సంఘం నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి స్మశాన వాటికలో ప్రవారీ గోడ నిర్మాణం చేయాలని కోరడం జరిగింది.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, గౌడ సంఘం నాయకులు పల్లె రాజు కుమార్, నేర్థం భాస్కర్, అర్జున్, నవీన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వెనికిరాల లక్ష్మీ నారాయణ స్వామికి ప్రత్యేక పూజలు



**బీబీనగర్, మార్చి 24 (నిఘా న్యూస్):** బీబీనగర్ మండల పరిధిలోని వెనికిరాల గ్రామంలో కొలువైవున్న శ్రీ లక్ష్మీ నారాయణ స్వామికి బీబీనగర్ మాజీ ఎంపీపీ ఎరుకలి సుధాకర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. వెనికిరాల గ్రామంలో గత వారం రోజుల నుండి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఇందులో భాగంగా సోమవారం నాడు ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాచమల్ల శ్రీనివాస్ ఆహ్వానం మేరకు విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర నాయకులు గాద నరేందర్ రెడ్డి, గోరుకంటి బాలచందర్, సీనియర్ నాయకులు పిట్టల అశోక్, పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాకాల మండల ఏపీఓగా ఆషారాణి



**చంద్రగిరి, మార్చి 24 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల ఏ.పీ.ఓ గా ఆషారాణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. బాలయ్యపల్లి మండలంలో ఏపీఓ గా విధులు నిర్వహిస్తున్న బదిలీపై పాకాల మండలానికి వచ్చానని ఏ.పీ.ఓ ఆషారాణి పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున వచ్చే పథకాలను మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయం హుండీ లెక్కింపు



**ఉప్పల్, మార్చి 24 (నిఘా న్యూస్):** ఉప్పల్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం హుండీ సోమవారం లెక్కించారు. లెక్కింపులో 53 రోజులకు రూ.1,98,488/- వెలువడినవి. లెక్కింపు దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి ఏ.రమాదేవి, ఆలయ ఈ.వో వెంకన్న, ఆలయ కమిటీ మెంబెర్స్ బి.అంజయ్య గుప్త, దేవిరెడ్డి, ఈగ అంజయ్య, వర్కల మదన్ గౌడ్, ధర్మనాయక్, అమరేశ్వరీ, రాజేశ్వరి, రాఘవేంద్ర, లక్ష్మా రెడ్డి, రఘునాథ్ రెడ్డి, ఎడ్ల అంజయ్య, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో ఆశా వర్కర్లు




**తూప్రాన్, మార్చి 24 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లాలోని అన్ని మండలాల ఆశ వర్కర్లు వారి, జీతభత్యాలు మరియు సమస్యలపై అధికారులతో మొర పెట్టుకునేందుకు హైదరాబాదులోని సెక్రటేరియట్ ముట్టడి చేసే ప్రయత్నం చేయగా సమాచారం తెలుసుకున్న తూప్రాన్, మనోహరాబాద్ పోలీసులు తూప్రాన్ అల్లాపూర్ టోల్గేట్ సమీపంలో ఆశ వర్కర్లను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం జరిగింది. అంతేకాకుండా వారిని పోలీస్ స్టేషన్ తరలించామని తూప్రాన్ ఎస్సై శివానందం తెలిపారు.

# సమస్యల పరిష్కారమే బిఆర్ఎస్ ధ్యేయం

### మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాల



**రాజేంద్రనగర్, మార్చి 24 (నిఘా న్యూస్):** మణికొండ మున్సిపల్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా వెలుగులోకి తెచ్చి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపడం జరుగుతుందని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాల పేర్కొన్నారు. మున్సిపల్ పరిధి అంజలి గార్డెన్ వీధుల్లో ఎక్కడి సమస్యలు అక్కడనే ఉన్నాయని ఆయన అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా సోమవారం ఉదయం,గుడ్ మార్నింగ్,మణికొండ కార్యక్రమాన్ని చేపట్టి పలు సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ల్యాంకో హిల్స్ నుండి అంజలి గార్డెన్ కాలనీకి వచ్చే రహదారి అంతా ఎగుడు దిగుడుగా ఉందని వాహనాదారులు వేగంతో రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి, కావున అక్కడక్కడ స్పీడ్ బ్రేక్ లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా తయారై,పైప్ లైన్ కుచించుకు పోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాల్సిన అవసరం ఉందన్నారు.వేలా పాల లేకుండా సరఫరా చేస్తున్న త్రాగు నీరు సరిపోవడం లేదని దీంతో ప్రజలు నాన ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు సరిపోను నీటిని సరఫరా చేయాలన్నారు. ఈఐపిఎల్,రెడీ మిక్స్ ప్లాంట్ వలన తీవ్రమైన దుమ్ము ధూళి వేదజల్లుతుందని,వృద్దులు చిన్నారులు,తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని, తక్షణమే ప్లాంట్ ను మూసివేయాలని డిమాండ్ చేశారు. కుక్కల నియంత్రణ చేపట్టాలని మున్సిపల్ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాల, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల ధనరాజ్, గుట్టమీద నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి,కిరణ్ యాలాల, సుమనలిని,బొడ్డు శ్రీధర్,రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ప్రధాని, రాష్ట్రపతి ఫోటోలను పెట్టాలి


### ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్



**ఉప్పల్, మార్చి 24 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ల చిత్రపటాలలో మున్సిపల్ కార్యాలయంలో పెట్టాలని మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసి ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు చిత్రపటాలను ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి, రాష్ట్ర మహిళామోర్చ అధ్యక్షురాలు శిల్ప రెడ్డి, బల్వంతచారి, బ్రహ్మచారీ, ఈగ లక్ష్మణ్ తీగ విఠల్ రావు, పంజాల శ్రవణ్ గౌడ్, శ్రీధర్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, నర్సింహా రెడ్డి, అంజిరెడ్డి, పద్మ, నామ అనిత దువ్వాల రమేశ్ ఆడెపు రమేశ్ సీదార్ల జాన్ భాగ్యరాజ్ స్వామి గౌడ్ సతీష్ రాజు ఛారి తది తరులు పాల్గొన్నారు .

# క్షయ వ్యాధి నివారణకు సమిష్టి కృషి

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్.వెంకటరమణ




**వికారాబాద్, మార్చి 24 (నిఘా న్యూస్):** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా క్షయ వ్యాధి నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ వెల్లడించారు. క్షయ వ్యాధిపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని కోరారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో క్షయ వ్యాధికి నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా క్షయ వ్యాధి నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రామయ్య గూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా క్షయ వ్యాధి అవగాహన ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సందర్శించి, డాక్టర్లను సంప్రదిస్తే ప్రాథమిక దశలోనే క్షయ వ్యాధి నిర్మూలనకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారికి నాణ్యమైన వైద్య సేవలు అందించి, క్షయ వ్యాధిని పూర్తిగా తగ్గించడం జరుగుతుందని ప్రజలకు భరోసా కల్పించారు. క్షయ వ్యాధి లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే మాత్రం వ్యాధి తీవ్రతరం కావడంతోపాటు, ఇది అంటూ వ్యాధి కావడం వలన ఇతరులకు సంక్రమించే అవకాశం ఉందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ నిఖిల్, డాక్టర్ సృజన, డాక్టర్ సౌమ్య, వైద్య సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలసిన జ్యోతి రావు పులే ఉత్సవ కమిటీ సభ్యులు



**రాజేంద్రనగర్, మార్చి 24 (నిఘా న్యూస్):** మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పులే-2025 ఉత్సవాల కమిటీ రాజేంద్రనగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్ ని,ఆయన నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఉత్సవాలకు అన్ని విధాలుగా సహాయక సహకారాలు ఉంటాయని ఘనంగా నిర్వహించాలని కమిటీ సభ్యులను ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు కె.కృష్ణమ చారి, మాజీ అధ్యక్షులు డి.సత్యనారాయణ ముదిరాజ్,కర్ణం యాదయ్య ముదిరాజ్,అడికె అర్జున్,భంగి శ్రీను, మల్లికార్జున్ గౌడ్, ప్రస్తుత ఉత్సవాల అధ్యక్షులు బండారి శంకర్,ఉపాధ్యక్షులు నారామోని రాధకృష్ణ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి ముడుమాల శ్రీకాంత్, కోశాధికారి పుంజ్జాల శ్రీనివాస్ గౌడ్,మీడియా సెల్ కన్వీనర్ బాబు రావు, కొండల్ ముదిరాజ్, యాదన్న,శ్రీనివాస్ గౌడ్,రాపోలు సత్తయ్య, భీక్షపతి, జగదీష్,బోయ రమేష్,వేముల రమేష్,వెంకటేష్, మల్లేష్ చారి, మజ్జిగ నరసింహ యాదవ్, చెరుకుల రవి, మమీళ్ల మహేష్, పుస్తకాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు గుర్తుగా అవార్డు ప్రధానం




**కోరుకొండ, మార్చి 24 (నిఘా న్యూస్):** ఉత్తమ సేవలకు గుర్తింపుగా అవార్డు అందుకున్న ఉమా పార్వతీశం. ప్రపంచ టిబి నివారణ దినోత్సవం సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా మేజిస్టేట్ కలెక్టర్ , జాయింట్ కలెక్టర్, డి.ఎం.అండ్ హెచ్.ఓ,అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ మీదుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోరుకొండ పరిధిలో ఉన్న గ్రామాలలో టీవీ ఉన్న నిరుపేద వ్యాధి గ్రస్థులకు "నిక్షయ మిత్ర " పౌష్టికాహార ఫుడ్ ప్యాకెట్స్ పంపిణీ చేసినందుకు గాను అవార్డును యెజ్జు ఉమా పార్వతీశం ఎంపీహెచ్ఎస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం - కోరుకొండ తీసుకోవడం జరిగింది. ప్రతీ గ్రామం లోను టీబి వ్యాధి లక్షణాలు ముఖ్యంగా రెండు వారాలకుపై బడి దగ్గు, సాయంత్రం సమయం లో జ్వరం, ఛాతిలో నొప్పి, బరువు తగ్గడంపై లక్షణాలు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోరుకొండకు వచ్చి పరీక్షలు చేయించుకొని వ్యాధి ని నిర్ధారణ చేసుకొని ఉచిత టీబి మందులు వాడితే జబ్బు తగ్గి వ్యాధి నయం అవుతుంది. ఇవి అన్ని ప్రభుత్వ ఆసుపత్రిల్లో అందు బాటులో ఉన్నాయి. గ్రామాల్లో ఉన్న ప్రజలు, గ్రామ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు ప్రతీ ఒక్కరి సహకారంతో ప్రతీ గ్రామాన్ని ప్రధాన మంత్రి టిబి ముక్తి భారత్ కోసం ముందు ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం - కోరుకొండ లో హెల్త్ సూపర్ వైజర్ గా పని జేయి యెజ్జు ఉమా పార్వతీశం సరిత దంపతులు పిలుపు ఇచ్చారు.క్షయ టిబి లేని ఊరు క్షేమం అయినా ఊరుగా పల్లెగా, గ్రామం ఉండాలని కోరుకున్నారు.

## యాదాద్రి బోర్డులో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలకు స్థానం కల్పించాలి

### రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు కేశవరం



**మల్లాపూర్, మార్చి 24 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ బోర్డులో వైదిక ఆగమ శిల్ప శాస్త్రంలో నిష్ణా తులైన విశ్వబ్రాహ్మణ, విశ్వక ర్మలను సభ్యులుగా నియమించాలని తెలం గాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవరం ఆ ం జ నే య ు ు ల ు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో లక్ష్మీనరసింహాస్వామి ఆల యానికి బోర్డును ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. ఈ బోర్డులో ఆగమ శిల్ప శాస్త్రం, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ పంచదాయి శిల్పశాస్త్రంలో నిష్ణాతులైన వారిని నియమించి శిల్ప సంపదను అభివాదం చేస్తున్న విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల సంఘం ప్రతినిధులు కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ లకు ఆయన లేఖ రాసినట్లు తెలిపారు. యాదాద్రి బోర్డులో విశ్వ బ్రాహ్మణులకు విశ్వకర్మలకు తోటి కల్పిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ విశ్వ బ్రాహ్మణులకు, విశ్వకర్మలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ఆయన కోరారు.

# ప్రతీ గ్రామ పంచాయితీలో చలివేంద్రం ఏర్పాటు





- మేజర్ గ్రామ పంచాయితీలలో మూడు నుండి ఐదు చలి వేంద్రాలు
- జిల్లా పంచాయితీ అధికారి దేవ్ రాజ్

**ములుగు, మార్చి 24 (నిఘా న్యూస్):** రాష్ట్ర పంచాయతీ రాజ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, కమిషనర్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో ఎండ తీవ్రత దృష్ట్యా ప్రతి గ్రామ పంచాయతీ లలో చలి వేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశాలలో ఏర్పాటు చెయ్యడం జరిగిందని జిల్లా పంచాయితి అధికారి దేవ్ రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మండుతున్న ఎండల సమయంలో ప్రజలు తమ అవసరాలు నిమిత్తం బయటికి వెళ్లినప్పుడు తాగు నీటికి ఇబ్బంది కలగకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ప్రజలు చలివేంద్రాలనుసద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అదేవిధంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ, ఆదేశాల మేరకు మూగజీవుల కోసం, పక్షులు కోసం, కోతుల కోసం ప్రత్యేకంగా నీటి తోట్లు, ప్లాస్టిక్ టబ్స్ కలిపి మొత్తం 360 త్రాగు నీటి తోట్ల ను ఏర్పాటు చెయ్యడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల,గ్రామ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## రమణయ్యగారిపల్లి రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**చంద్రగిరి, మార్చ్ 24 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం లోని మొగరాల-రమణయ్యగారిపల్లి సిసి రోడ్డు పనులను సోమవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,అధికారులు,స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.మొగరాల-రమణయ్యగారిపల్లి రోడ్డుకు కూటమి ప్రభుత్వం ఏర్పడి తర్వాత చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో మహర్దశ ఏర్పడింది.7 కిలో మీటర్ల సి.సి రోడ్డును 4 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాకాల పంచాయతీలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న టిడిపి సీనియర్ నాయకుడు మందలపు వెంకటాద్రి బాబును,మాజీ ఎంపీపీ చాముండేశ్వరి లను మండల నాయకులతో కలిసి పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణికి ఎనిమిది ఫిర్యాదులు: డీసి రాజు




**మల్కాజిగిరి, మార్చి 24 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఎనిమిది ఫిర్యాదులు తమకు అందాయని ఉప కమిషనర్ జి.రాజు తెలిపారు. వీటిలో టౌన్ ప్లానింగ్ విభాగం-2, ఇంజనీరింగ్ విభాగం-4, శానిటేషన్ విభాగం-1, హార్టికల్చర్ విభాగం-1, ఫిర్యాదు వచ్చాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గౌతమ్ నగర్ లో మౌలిక వసతులు కల్పించాలి

### ప్రజావాణిలో కార్పొరేటర్ సునీత యాదవ్



**మల్కాజిగిరి, మార్చి 24 (నిఘా న్యూస్):** గౌతంనగర్ డివిజన్ లో మౌలిక వసతులు కల్పించాలని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ కోరారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ఉప కమిషనర్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా డీసీ రాజు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుం టానని తెలిపారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయ కులు మేకల రాము యాదవ్, స్థానిక నాయకులు, కార్య కర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఏర్పాట్లపై రేపు సన్నాహక సమావేశం




**తూప్రాన్, మార్చి 24 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలకం పరిసర గ్రామ ప్రజలకు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం నవరాత్రి ఉత్సవాలు ఏప్రిల్ 6న సీతారాముల వారి కళ్యాణం సందర్భంగా ఈనెల 26న శ్రీ రాముల గుడి వద్ద సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా కార్యక్రమానికి ఆలయ కమిటీ మెంబర్లు, కుల సంఘాల పెద్దలు, కార్యక్రమానికి సహకరించే పనివారలు, మున్సిపల్ అధికారులు, వ్యాపార ప్రముఖులు, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు మామిళ్ల కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శిగా దత్తారెడ్డి



**నారాయణఖేడ్, మార్చ్ 24 (నిఘా న్యూస్):** ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం సందర్భంగా హుమెన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు నవోదయ సిద్దు స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ బాబు, ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి దత్తా రెడ్డి ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆనంద్‌జిల్లాఅధ్యక్షులు ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు సింగరేణి గ్రౌండ్ లో ఇఫ్తార్ విందు





### ఎమ్మెల్యే కోరం దంపతులను సన్మానించిన ముస్లిం పెద్దలు

**ఇల్లందు, మార్చి 24 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ సింగరేణి స్కూల్ గ్రౌండ్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతిక అన్నారు. రంజాన్ ఓ పవిత్ర పండగని రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు. ఉపవాస క్రమశిక్షణలు. ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయని అన్నారు. అల్లా దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి ముస్లిం పెద్దలు, ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, డీఎస్పీ చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు ఎస్ కే జానీ, మార్కెట్ చైర్మన్ రాంబాబు, బోళ్ల సూర్యం, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపీటీసీ సురేందర్, తాటి బిక్షం, ఎట్టి హరికృష్ణ, మాజీ సర్పంచ్ లు కల్తి పద్మ,పాయం స్వాతి, ఎదలపల్లి అనసూర్య, జాఫర్, అక్తార్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మీర్జాపురం డంపింగ్ యార్డును మూసి వేయండి

### తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన గ్రామ ప్రజలు



**కొలిమిగుండ్ల, మార్చి 24 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో మీర్జాపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పోరెడ్డి వేణుగోపాల్ రెడ్డి గ్రామ ప్రజలతో కలిసి తహసిల్దార్ బాల ఈశ్వర్ రెడ్డి కి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. మీర్జాపురం గ్రామ సమీపంలో ఉన్న చెత్త ఫ్యాక్టరీని మూసివేసి ఫ్యాక్టరీ యాజమాన్యం వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసిల్దార్ బాల ఈశ్వర్ రెడ్డి కి పోరెడ్డి వేణుగోపాల్ రెడ్డి గ్రామ ప్రజలు కలిసి వినతిపత్రం అందజేశారు. మీర్జాపురం గ్రామ ప్రజలు గత 20 సంవత్సరాల క్రితం ఈశ్వర సిమెంట్ ఫ్యాక్టరీ కి భూములు అమ్మడం జరిగింది. కానీ వారు ఆ తరువాత దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీ వారికి భూములను అమ్ముకున్నారు. దాల్మియా సిమెంట్ కంపెనీ వారు ఇక్కడ పరిశ్రమను నిర్మిస్తే గ్రామ ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని గ్రామ ప్రజలు వేయి కన్నులతో వేచి చూశారు. కానీ వాళ్ళ ఆశలు అడియాశలు అయిపోయాయి. ఇక్కడ పరిశ్రమ నిర్మించలేదు మరియు ఉద్యోగము ఉపాధి కల్పించలేదు. మళ్లీ ఇప్పుడు అక్కడ దాల్మియా సిమెంట్ కంపెనీ వారు చెత్త ఫ్యాక్టరీని నిర్మించారు. ఈ ఫ్యాక్టరీ వల్ల దుర్వాసన వేద జల్లుతూ మీర్జాపురం గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారు. భవిష్యత్తులో ఇంకా భయంకరమైన రోగాలు వస్తాయని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా పోరెడ్డి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ చెత్త ఫ్యాక్టరీ పై అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ఫ్యాక్టరీని మూసివేయాలని గ్రామ ప్రజలు అధికారులను కోరారు.

## స్థానిక సంస్థల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి




### రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్

**బాలాపూర్, మార్చ్ 24 (నిఘా న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు రంగారెడ్డి జిల్లా బీజేపీ నూతన అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ సూచించారు. సోమవారం నాదర్గుల్ గ్రామం శక్తి కేంద్ర ఇన్చార్జ్ బీజేపీ సీనియర్ నాయకుడు నిమ్మల రవికాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా నూతన అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజగోపాల్ గౌడ్ కార్యకర్తలను ఉద్దేశిస్తూ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త శ్రమించాలని పిలుపునిచ్చారు. బీజేపీ విజయానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. తెలంగాణ ప్రజలు కుటుంబ పాలనకు విసుగు చెందారని, బీజేపీ పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ సంకల్పాన్ని ఈ అవకాశాన్ని కార్యకర్తలు నాయకులు విజయంగా మలుచుకోవడంలో తమ వంతు బాధ్యత నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు ఏనుగు రామిరెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ పెత్తుల పుల్లారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తోట ప్రతాపరెడ్డి బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రామిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు మర్రి అంజిరెడ్డి, గూడూరు చంద్రశేఖర్ రెడ్డి ,అందెల ఐలయ్య యాదవ్, తోట అరవింద్ రెడ్డి, యాతం వెంకటేష్ యాదవ్, మంత్రి జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మంత్రి కృష్ణ, వంక ప్రభాకర్, సతీష్ నందా, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యం కుటుంబానికి ముదిరాజ్ సంఘం చేయూత



**ముస్తాబాద్, మార్చి 24 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద యువకుడు అన్నవేని(గురుకు)సత్యం అకాల మరణంతో వారి భార్య పిల్లలు అనాధలయ్యారు. కూలి పని చేసుకుని కుటుంబాన్ని పోషించే సత్యం మరణంతో అతని భార్య దుఃఖ సాగరంలో మునిగి పోయింది. కాయ కష్టం చేసి తన ఇద్దరు కూతుళ్ళను చదివించుకుంటూ హాయిగా జీవిస్తున్న మా కుటుంబంపై దేవుడు చిన్న చూపు చూశాడని విలపిస్తూ తన భర్త మరణించడం పట్ల దిక్కుతోచని స్థితిలో ఉన్న మృతుని భార్య స్రవంతి దాతల సహాయం కోసం ఎదురుచూస్తుంది.తండ్రి మరణంతో చిన్నారులు, మనస్విని, సంజనశ్రీ బిక్కు బిక్కు అంటూ రోదిస్తూస్తున్నారు. వారి పరిస్థితిని అర్థం చేసుకొని బాధిత కుటుంబానికి మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్ల రాంగోపాల్, ప్రధాన కార్యదర్శి పిట్ల విట్టల్, మాజీ ఎంపిటిసి గజ్జల రాజు, గొడుగు శంకర్,జాల బిక్షపతి, శ్రీకాంత్,నర్సింలు, రాజ మల్లయ్య, విద్యాధర్, బిక్షపతి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ సి.హెచ్.మహేందర్



**ములుగు, మార్చి 24 (నిఘా న్యూస్):** ప్రజావాణిలో ఫిర్యాదు చేసేన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి.ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్ లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కాదా కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 27 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా రెవిన్యూ భూమి సమస్యలపై 8 దరఖాస్తులు, ఇతర శాఖల కార్యాలయాలకు సంబంధించినవి 19 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి అవగాహన పత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**ఉప్పల్, మార్చి 24 (నిఘా న్యూస్):** ప్రపంచ క్షయవ్యాధి నివారణ సందర్భంగా సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రజలకు క్షయవ్యాధి అవగాహన కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల్ ప్రాంతంలో ఉన్న క్షయ వ్యాధి కలవారు తప్పనిసరిగా వైద్యులు సూచించిన విధంగా మందులు వాడలని మంచి పోషక పదార్థాలు తీసుకోవాలని అలా చేస్తే ఈ క్షయవ్యాధి పూర్తిగా నయం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పల్ టీబీ సూపెర్వైసర్ శశిధర్ రెడ్డి,ఫార్మసిస్ట్ నగేష్, సూపర్వైజర్ భోగా ప్రకాష్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మల్లాపూర్, మార్చి 24 (నిఘా న్యూస్):** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మహిళ దినోత్సవ వేడుకల్లో భాగంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన కార్యక్రమంలో స్థానిక మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సమాజానికి మూలస్తంభాలు. వారు కుటుంబాన్ని, సమాజాన్ని, దేశాన్ని ముందుకు నడిపించే శక్తివంతమైన వ్యక్తులు. వారి కృషి, త్యాగం, అభిప్రాయ స్వాతంత్ర్యం మన అందరికీ ప్రేరణ. ప్రతి మహిళకు గౌరవం, సమానత్వం, ప్రోత్సాహం అందించేందుకు మనమందరం కృషి చేద్దాం.మహిళా శక్తి - దేశ అభివృద్ధికి పునాది అని స్త్రీ %-%సమాజానికి ప్రేరణ, పురోగతికి మార్గదర్శి అని స్త్రీలు ముందుకెళ్తే సమాజం అభివృద్ధి చెందుతుంది.మహిళా శక్తికి దారి చేసేద్దాం అని ప్రతి మహిళ గౌరవించబడే, స్వేచ్ఛగా తన కలలను నెరవేర్చుకునే సమాజాన్ని నిర్మించేందుకు మనమందరం కృషి చేద్దాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు మలబార్ గోల్డ్ స్కాలర్షిప్




**బెల్లంకొండ, మార్చి 24 (నిఘా న్యూస్):** మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు మలబార్ గోల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే పేద, మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్లు లు అందజేస్తున్నారు.అందులో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల బెల్లంకొండ విద్యార్థినులు 14 మంది మలబార్ గోల్డ్ స్కాలర్షిప్ కు ఎంపికవ్వడం అవ్వడం జరిగింది. ఎంపికైన 14 మంది విద్యార్థినులు సోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు నగదు బహుమతులు అందుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ బత్తుల ఉమాదేవి తెలియజేశారు.

## మణికంఠ నగర్ లో సీసీ కెమెరాలు ప్రారంభం



**బోడుప్పల్, మార్చి 24 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధిలోని మణికంఠ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పోగుల నర్సింహారెడ్డి, ఐదవ డివిజన్ మాజి కార్పోరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ విశ్వం గుప్త పాల్గొని సీసీ కెమెరాలు ప్రారంభించారు. కాలనీలో ఎలాంటి నేరాలు అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని ఇందుకోసం కాలనీవాసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని ముఖ్య అతిథులు అన్నారు. ఈ కార్యక్రమంలో మణికంఠ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంతోష్ గౌడ్, అడ్వైజర్లు బ్రహ్మచారి, వెంకటేశ్వర్లు, నరసింహ నాయక్, కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో కూటమి నేతల కబ్జా

- కూటమి ప్రభుత్వంలోనైనా పేదలకు పట్టా స్థలాలు అందేనా..!
- సిపిఎం మండల కార్యదర్శి జయరాజ్

**మంత్రాలయం, మార్చి 24 (నిఘా న్యూస్):** పవిత్ర పుణ్యక్షేత్రమైన నియోజకవర్గమైన మంత్రాలయంలో నిజమైన పేదలకు ఇంటి స్థలాలు అందరిని ద్రాక్షగా మారాయని, సోమవారం వారన్నారు. అంతేకాకుండా కూటమి నాయకులు స్థలం సేకరించక ముందే పేదల ఇంటి పట్టాల కోసం స్థలము పేదలను స్థానిక తాసిల్దార్ కు ఆన్లైన్లో అప్లై చేసుకోమని నాయకులు చెప్పటం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. అలాగే నాడు జగనన్న కాలనీలో ఎన్టీఆర్ కాలనీగా మార్చిన, కూటమి నాయకులు దర్జాగా జగనన్న కాలనీలో కొంతమంది నాయకులు ఆక్రమించు కోవడానికి ప్రయత్నించారని నేటికీ రాఘవేంద్రపురం కాలనీలో జగనన్న కాలనీలో దర్జాగా ఓ టిడిపి నాయకుడు కబ్జా చేశాడని వారు ఆరోపించారు, వీరు నిజమైన, ప్రజా సేవకుల అని వారు ప్రశ్నించారు. వాళ్లు నిజమైన పేదలకు అన్యాయం జరిగిందో వారికి ఇవ్వడంలో విఫలం అవుతున్నారని గ్రామ ప్రజలు అంటున్నారని వారు అన్నారు. అంతేకాకుండా ఇప్పటికైనా కూటమి నాయకులు పేద ప్రజలకు అందం ద్రాక్షగా మారిన ఇంటి స్థలాల పట్టాలను కొనుగోలు చేసి ఇవ్వాల్సిందిగా వారు కోరారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిరక్షణలో సిపిఎం ఆధ్వర్యంలో ఎప్పటికైనా ధర్నా నిర్వహించి సిద్ధమని ఇప్పటికైనా రాజకీయ నాయకులు మేలుకొని ప్రజాసేవ కోసం ముందుకు రావాలని వారు కోరారు. ముందుగా స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు ధర్నా చేపట్టారు. అనంతరం




ఎమ్మార్వో ఆఫీస్ ముందు బైఠాయించి నినాదాలు ఇచ్చారు. అనంతరం మంత్రాలయం తహసిల్దార్ ఎస్ రవికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా నాయకులు అంజి బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని ఇల్లు లేని ప్రతి పేదవాడికి మూడు సెంట్లు స్థలం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మండలంలో నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను వెంటనే తీర్చాలని, ప్రధానంగా మండలంలో నెలకొన్న తాగునీటి కొరత ను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చోట కొత్త పైపులైను ఏర్పాటు చేయాలని వారు కోరారు. అంతేకాకుండా ముఖ్యంగా మంత్రాలయం నుండి కల్లుదేవకుంట గ్రామానికి, కళ్ళు దేవ కుంట గ్రామం గుండా చిలకలదోన గ్రామానికి వేసిన పాత ఎన్ ఎ పి ఫిల్టర్ బెడ్ పైపులైను తొలగించి కొత్త పైపులైను వేసి,మంత్రాలయం మండల కేంద్రంలో సమ్మర్ స్టోరేజ్



ట్యాంకును ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని గ్రామాలలో నీటి ఎద్దడిని నివారించి, గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా చెల్లించాల్సినటువంటి పెండింగ్ బిల్లులు ఏవైతే ఉన్నాయో వాటిని తక్షణమే చెల్లించాలని, వారు డిమాండ్ చేశారు. అలాగే నియోజకవర్గ కేంద్రంగా, మండల కేంద్రంగా ఉన్న మంత్రాలయంలో కనీసం వంద పడకల ఆసుపత్రి లేకపోవడం సిగ్గుచేటని వారు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారు కోరారు, లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద కడుబూరు మండల కార్యదర్శి తిక్కన్న, కార్యకర్తలు లక్ష్మన్న,అనిల్,ప్రాణేష, అంజి, మారెప్ప, సురేష, వీరేష్, దావీదు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ


### కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎండి అఫ్సర్ పాషా



**కన్నాయిగూడెం, మార్చి 24 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో సోమవారంమంత్రి సీతక్క ఆదేశానుసారం ములుగు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా ఆధ్వర్యంలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులు దేవరకొండ సునీత, తిరునగిరి వివేక్, శ్రీరాముల భరత్, నల్ల బోయిన శ్రీనివాస్,వెలగందుల కార్తీక్ లకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు,మండల సీనియర్ నాయకులు చిదరీ సుమన్,పోడెం శోభన్, కోరం రాజు, గ్రామ సీనియర్ నాయకులు,రమేష్, విజయ్,నారాయణ,యూత్ నాయకులు బాలు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేని ట్రాక్టర్ డ్రైవర్ కు పదేళ్ళ జైలు శిక్ష

### మూసీ నదిలో మునిగి 15 మంది మృతికి కారణమైన డ్రైవర్



**వలిగొండ, మార్చి 24 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా పంటలను, వ్యవసాయ సామాగ్రిని మాత్రమే తరలించడానికి ఉపయోగించవలసిన ట్రాక్టర్ను చట్టవిరుద్ధంగా వ్యవసాయ కార్మికులను తరలించడానికి ఉపయోగించడమే కాకుండా నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా ట్రాక్టర్ను నడపడం మూలంగా జరిగిన ప్రమాదంలో, మూసి నది కాలువ నీటిలో మునిగి 15 మంది కార్మికుల ప్రాణాలు పోవడమే కాక 17 మంది క్షతగాత్రులు కావడానికి కారణమైన సంఘటన. ఈ సంఘటనలో నిందితులను నల్గొండలోని ఎస్సీ ఎస్టీ కోర్టు దోషులుగా నిర్ధారించింది. వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ప్రకారం ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తి సోమవారం నిందితులను దోషులుగా నిర్ధారించారు. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. అఖిల వాదనలు వినిపించారు.

## నిరుద్యోగులను విస్మరించిన బీఆర్ఎస్

### నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం, బృహత్తర అవకాశం

**పెబ్బేరు, మార్చి 24 (నిఘా న్యూస్):** నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రకటించింది.ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ నిరుద్యోగ యువత కోసం 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రవేశపెట్టిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సోమవారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుగూర్ శివ,పెబ్బేరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ సర్కారు నిరుద్యోగ యువతను పూర్తిగా విస్మరించిందన్నారు.కార్పొరేషన్లకు నిధులివ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే యువతకు స్వయం ఉపాధి పథకాలను అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు.యువతకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో వారు కార్యాచరణ ప్రణాళికను రూపొందించిదన్నారు.అందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని



నిర్ణయించినట్లు తెలిపారు.ఈ పథకం కిందో ఒక్కో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ నిరుద్యోగికి రూ.3 లక్షల వరకు ఆర్థిక సాయాన్ని అందిస్తుందన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రాష్ట్రంలో 5లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పించబోతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే మేఘారెడ్డిలకు ధన్యవాదాములు తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి అసెంబ్లీ అధ్యక్షులు సాయిరెడ్డి,పట్టణ అధ్యక్షులు సాయిగౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్ నాయుడు,లక్ష్మణ్ యాదవ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరులో కాంగ్రెస్ హయాంలోనే సిసి రోడ్లు



**మోత్కూరు, మార్చి 24 (నిఘా న్యూస్):** మండలంలోని పాలడుగు గ్రామంలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు చొరవతో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు రూ.10 లక్షలను ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం ఉపయోగించారు. ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పడ్డ ఇందిరమ్మ కాలనీలో మరల ఇప్పుడు అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి జనార్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యులు అంతటి నర్సయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అంతటి నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, నాయకులు బద్ధం సత్తిరెడ్డి,కొంపెల్లి గోరయ్య,మిడిదొడ్డి పురుషోత్తం,కొంపెల్లి శ్రీరాములు, నర్సయ్య, మారయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధిని అందజేసిన గొంగటి హుసేన్ రెడ్డి



**కొలిమిగుండ్ల, మార్చి 24 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని పెట్టికోట గ్రామంలో నివాసముంటున్న కొప్పుల సుమలత, చాకలి వెంకట రమణమ్మ వారు అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. వారికి ఆసుపత్రిలో ఖర్చు అయినందున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక పెద్ద కొడుకుగా బాధితులకు అండగా ఉండి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను విడుదల చేశారు. రోడ్ల భవనాల శాఖమంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సహకారంతో మండల తెలుగు యువత అధ్యక్షుడు గొంగటి హుస్సేన్ రెడ్డి కొప్పుల సుమలతకు 37వేలు, చాకలి వెంకటమ్మకు 30 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు సోమవారం పంపిణీ చేశారు. బాధితులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ట్రస్ట్ కేర్ సేవలు అభినందనీయమన్న దరువు అంజన్న

**కుత్బుల్లాపూర్, మార్చి 24 (నిఘా న్యూస్):** సామాజిక సేవే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ కుత్బుల్లాపూర్ మండల్ గాజులరామారంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓయూ జేఏసీ నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ స్వార్థపూరితమైన నేటి సమాజంలో ఇటువంటి ఫౌండేషన్ ఒకటి ఏర్పాటు చేసి సామాజిక సేవ చేస్తున్న ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. చదువుకోవాలన్న కోరిక ఉన్న వారి ఆర్థిక ఇబ్బందుల వల్ల చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు వదిలేస్తున్నారని,గత తెరాస ప్రభుత్వం సైతం సర్కారు బడులను ప్రోత్సాహం చేయకుండా కార్పొరేట్ విద్య సంస్థలను ప్రోత్సహించిందన్నారు. ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తుందని అన్నారు. ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులు ఆంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి సేవలు భవిష్యత్తులో ఇంకా చేస్తామని అన్నారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యను కష్టమైనా ఇష్టంగా చదవాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ ట్రస్ట్ కేర్ ఫౌండేషన్




వారు మా యొక్క విద్యార్థుల ప్రతిభను గుర్తించడం సంతోషం అన్నారు. అమెరికాలో ఉంటున్న గుడిపాటి హరిప్రసాద్ ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. విద్యలో ముందంజలో రాణిస్తున్న రాధికా, శ్రీజ, ఐశ్వర్యలకు, సైకిళ్ళు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి,రాజశేఖర్ ట్రస్ట్ సభ్యులు ఆశా లత తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల వారిగా టీడీపీ సభ్యత్వ కార్డుల జారీ



**పలమనేరు, మార్చి 24 (నిఘా న్యూస్):** పలమనేరు మున్సిపల్ పరిధిలో తెలుగుదేశం పార్టీ నాయకులు వార్డుల వారీగా పార్టీ సభ్యత్వ కార్డులను సోమవారం జారీ చేశారు. పట్టణంలో 26 వార్డులుండగా ఆయా వార్డు ఇంచార్జిలతో పాటు యూనిట్, క్లస్టర్, బూత్ ఇంచార్జిలకు ఆ బాధ్యతలు అప్పగించగా ఆ ప్రక్రియను చేపట్టారు.ఈ సందర్బంగా స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణ నాయకులు కార్యకర్తలతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో పలమనేరు సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ,పట్టణ అధ్యక్షులు ఆర్.బీ.సీ.కుట్టి, ప్రధాన కార్యదర్శి గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, కోటి, మదన్, సురేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రోసూరులో క్షయ వ్యాధి నివారణ దినోత్సవం




**క్రోసూరు, మార్చి 24 (నిఘా న్యూస్):** ప్రజలందరూ టీబి రహిత భారత్ కు సహకరించండి. వైద్యాధికారులు ధనుష్, మహమ్మద్ షాద్, సిరి చందన ప్రపంచ టీబి వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో క్రోసూరు పిహెచ్సి ఆధ్వర్యంలో ప్రదర్శన,అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అమరావతి బస్టాండ్ మీదగా ఎన్టీరామారావు విగ్రహం వరకు సాగింది. ఈ సందర్భంగా సిబ్బంది. టీబీ ఓడిపోతుంది-దేశం గెలుస్తుంది.మన అందరి పంతం-టీబి అంతము వేయించు బీసీజీ టీకా -నిరోధించు టీబి రాక చేయి చేయి కలుపుదాం-టీబిని తరిమికొడదాం పూర్తి కాలం మందులు వాడండి-టీబీ వ్యాధి నుండి విముక్తి పొందండి అంటూ నినాదాలు ఇచ్చారు. ప్రదర్శన అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య అధికారులు ధనుష్,షాద్,సిరి చందన మాట్లాడుతూ టీబి వ్యాధి నివారణ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని టీబి నివారణకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. క్షయ వ్యాధి అంటువ్యాధి అని, పోషకాహార లోపం ఉన్నవారికి వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నది అన్నారు. టీబి వ్యాధిగ్రస్తులు తగ్గినప్పుడు తుమ్మినప్పుడు తుంపర్ల ద్వారా గాలిలో సూక్ష్మ క్రిములు కలిగి టీబీ వ్యాధిని ఆరోగ్యం వ్యాపింప చేస్తారని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండటం, దగ్గినప్పుడు కళ్ళే పడటం, దానితోపాటు రక్తం పడటం, తరచుగా జ్వరం రావడం, చాతిలో నొప్పి ఉండటం, అకారణంగా బరువు తగ్గటం, ఆకలి మందగించడం ఈ వ్యాధి లక్షణాలు అన్నారు.పైన పేర్కొన్న లక్షణాలు ఉన్నవారు. తప్పక సమీపాసుపత్రిని సందర్శించాలన్నారు.కొత్తగా గుర్తించిన రోగులు చికిత్స కాలం ఆరు మాసములు క్షయరోగి వారానికి ఏడు రోజులు చొప్పున ఆరు నెలలు మందులు క్రమం తప్పకుండా వేసుకుంటే వ్యాధి నయమవుతుందన్నారు క్షయ రోజుకి పోషకాహారం తీసుకోవడానికి ప్రభుత్వం వారు నెలకు వేయి రూపాయలు బ్యాంక్ అకౌంట్ లో జమ చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా 20 మంది క్షయ రోగులకు పౌష్టికాహారం కిట్ లను ఆరోగ్య కార్యకర్త హైమావతి వారి తండ్రి సూరే జయ రావు జ్ఞాపకార్థం ఆమె విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్, సిహెచ్ఓ సాంబశివరావు, సీనియర్ టీబి ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి సౌజన్య, ఆరోగ్య పర్యవేక్షకుడు శివుడు, ఆరోగ్య కార్యకర్తలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆశా కార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల వారసంతకు వేలం పాట



**ధర్మపురి, మార్చి 24 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో ప్రతి శనివారం జరిగే కూరగాయల వారసంత (అంగడి) నిర్వహణ కోసం 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి రమేష్ సమక్షంలో పంచాయతీ కార్యదర్శి మల్లేశం ఆధ్వర్యంలో సోమవారం వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీవో రమేష్ వేలం పాట నియమ నిబంధనలను డిపాజిట్ దారులకు వివరించారు. మొత్తం ఐదుగురు డిపాజిట్ దారులు 10 వేల రూపాయల చొప్పున ముందస్తు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. సర్కారు వారి పాట 24 వేల రూపాయల నుండి ప్రారంభం కాగా,గ్రామానికి చెందిన మ్యాకల కుమార్ 26,200 రూపాయలకు వేలం పాటను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భూక్యా రాజేశం నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ భూక్యా ఆంజనేయులు,గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పాలెంలో బోర్ వేయించిన టీడీపీ నేతలు



**బెల్లంకొండ, మార్చి 24 (నిఘా న్యూస్):** మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో తాగు నీటి సమస్య తీర్చేందుకు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో టీడీపీ మండల నాయకులు చర్యలు చేపట్టారు. మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉప్పునీళ్ళ బోర్ ఇబ్బందిగా ఉండటంతో శాసన సభ్యులకు తెలియజేశారు. వెంటనే స్పందించిన శాసన సభ్యులు గ్రామపంచాయతీ లోంచి సోమవారం బోర్ వేయించటం జరిగింది.స్థానికులు ఆనందం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో వెన్న సీతారామిరెడ్డి పంచాయతీ సెక్రెటరీ వసంతరావు తిప్పిరెడ్డి కిచ్చురెడ్డి బద్దూరి వీరారెడ్డి బద్దూరి వెంకటరెడ్డి బద్దూరి వెంకట కృష్ణారెడ్డి చింతపల్లి అచ్చయ్య,దుగ్గికృపరావు చావలి ఏరుకలయ్య చావలి రామకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బస్సు ఢీ కొని వ్యక్తి మృతి



**శామీర్ పేట, మార్చి 24 (నిఘా న్యూస్):** శామీర్ పేట మండలం జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం తుర్కపల్లికి చెందిన షాదుల్లా (27)ను బస్సు ఢీకొనడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. కొల్తూర్ వైపు నుండి తన ఇంటి వస్తుండగా ఆర్ కె ట్రావెల్స్ కి చెందిన బస్సు టి ఎస్ 08యూజె 6299 అతి వేగంగా ఢీ కొనింది. ఈ మేరకు జీనోమ్ వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు ప్రారంభించారు.

## హైదరాబాద్ లో దొడ్డి జయంతి సభను విజయవంతం చేద్దాం

### భారీగా తరలి వెళ్లాలని మాజీ కార్పొరేటర్ రవి పిలుపు



**కరీమాబాద్, మార్చి 24 (నిఘా న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 98వ జయంతి సభ ఏప్రిల్ 3 తేదీన జరుగు జయంతి సభకు వరంగల్ నుంచి భారీ సంఖ్యలో కురుమలు తరలిరావాలని కార్పొరేటర్ మరుపల్ల రవి కురుమ కోరారు. సోమవారం నగరంలోని కరీమాబాద్ కురుమల ఇలవేల్పు అయిన బీరన్న దేవస్థానంలో దొడ్డి కొమురయ్య కురుమ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి సభా అధ్యక్షతన దయ్యాల సదయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు, కార్పోరేటర్ మరుపల్లి రవి హాజరయ్యారు. అనంతరం రవి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య జయంతి సభకు భారీగా తరలి వెళ్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాల కోర్ కమిటీ సభ్యులు దయ్యాల సదయ్య వరంగల్ కురుమ పెళ్లి పందిరి కన్వీనర్లు మండల నరసింహా రాములు, అన్న రాజు, డిప్యూటీ తాసిల్దార్ చీర జగన్ కుండే కుమారస్వామి కరీమాబాద్ బీరన్న దేవస్థానం కమిటీ అధ్యక్షులు కోరే సదానందం కార్యదర్శి కోరే నాగరాజ్ కోరే కృష్ణ మురికి రాజు మురికి రవి దయ్యాల వీరేశం ముదిగిరి రవి సురేష్ యారా రాజేందర్ గుండ ఎల్లేష్ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ పంపులో ఉచిత సేవలు లేకపోతే చర్యలు

### వనపర్తి జిల్లా ఐ హెచ్ ఆర్ సి ప్రెసిడెంట్ తరుణ్



**పెబ్బేరు, మార్చి 24 (నిఘా న్యూస్):** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని పెట్రోల్ బంకులోడీజిల్ పోయించుకున్న, లేకున్నా కొన్ని సేవలను ప్రజలు ఉచితంగా పొందవచ్చు. అలాగే కష్టమర్లు పట్ల బంకు సిబ్బంది దురుసుగా ప్రవర్తించిన పెట్రోల్ లేదా డీజిల్ నాణ్యత లోపించిన చమురు సంస్థలకు ఫిర్యాదు చేయవచ్చు అని వనపర్తి జిల్లా అంతర్జాతీయ మానవ హక్కుల సమితి అధ్యక్షులు తరుణ్ పేర్కొన్నారు. ఉచిత సేవలు.. స్వచ్ఛమైన తాగునీరు ఉండాలి, ఎయిర్ మిషన్ ఉండాలి,ఫిర్యాదు బాక్స్ ఉండాలి, మరుగుదొడ్లు ఉండాలి. వినియోగానికి అత్యవసరంలో మొబైల్ లేనప్పుడు వినియోగదారుడు మాట్లాడుకోవడానికి పెట్రోల్ బంకులో ఫోన్ అందుబాటులో ఉండాలి, ఈ ఉచిత సదుపాయాలు లేనప్పుడు అలాంటి సమయంలో ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియదు కావున. ఫిర్యాదు నెంబర్లు ఇండియన్ ఆయిల్ 1800233355, హెచ్ పి 18002333555, భారత్ పెట్రోలియం,1800224344 నెంబర్లకు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ప్రజలకు తెలియజేశారు.

## వరంగల్ సిపిని కలసిన బీఎస్పీ నేతలు



**వరంగల్, మార్చి 24 (నిఘా న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన సిపి సన్ ప్రీత్ సింగ్ ని బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు బాస్కె నాగరాజు మరియు జనగాం నియోజకవర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్ సిపి కి శుభాకాంక్షలు తెలుపుతూ వరంగల్ జిల్లాలో రానున్న పండుగలు రంజాన్, ఉగాది హిందూ ముస్లిం పండుగలు ఉన్నాయి. నగరంలో శాంతి భద్రత అంశాలు ప్రజా సమస్యలు వివిధ అంశాలపై చర్చించిన బీఎస్పీ నాయకులు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి ప్రజలకు వరం



**నాగారం, మార్చి 24 (నిఘా న్యూస్):** అనారోగ్యంకు గురి బాధపడే ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ అనేది ఒక వరం అని 9వ వార్డ్ కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ 9వ వార్డు ఎస్వి నగర్ కాలనీలో నివసించే చెరుకు సాయి భరత్ గౌడ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్నీ తెలుసుకున్న స్థానిక మాజీ కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు అండ్ మాజీ మంత్రి మల్లారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 24 వేల రూపాయల చెక్ ను బాధితునికి అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో చికిత్స పొందే నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిది ఒక వరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోమిరెల్లి సుధాకర్ రెడ్డి, పంజలా నర్సింహా గౌడ్, యాకయ్య, సోనారం చౌదరి, బాధితుడు చెరుకు సాయి భారత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం జన చైతన్య యాత్ర

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ ధనలక్ష్మి



**నారాయణఖేడ్, మార్చ్ 24 (నిఘా న్యూస్):** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నివాసంలో సోమవారం రాజ్యాంగ పరిరక్షణ కోసం జన చైతన్య పాదయాత్ర ఉంటుందని "జై బాబు-జై భీమ్-జై సంవిధాన్"అభియన్ ర్యాలీ పేరుతో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు సమావేశం నిర్వహించారు. నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కార్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ లో నిర్వహించడం జరుగుతుందని నారాయణఖేడ్ నియోజకవర్గ "జై బాబు-జై భీమ్-జై సంవిధాన్"అభియన్ ర్యాలీ ఇంచార్జ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ ధనలక్ష్మి అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ యాత్ర కోసం గ్రామ పట్టణ నియోజకవర్గ ప్రతి పల్లెపల్లెన ప్రతి గడప గడపకు పాదయాత్ర ఉంటుందని మహాత్మా గాంధీ శతాబ్ది జయంతిలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే స్వతంత్ర సమరయోధులను అవమానిస్తూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానించేలా కేంద్రంలోని బిజెపి సర్కార్ ప్రవర్తిస్తుందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనం అని అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడడంతో పాటు ప్రజలకు స్వేచ్ఛ ప్రసాదించి రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాబు-జై భీమ్-జై సంవిధాన్ అభియన్ ర్యాలీ నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎస్సీ సెల్,ఎస్టీ సేల్ నాయకులు మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి జలా శంకర్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

### ర్యాలీ నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది



**ములుగు, మార్చి 24 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలో సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది జిల్లా ప్రధాన ఆస్పత్రి సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గోపాలరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం క్షయ వ్యాధి అంతం మన అందరి పంతం, క్షయరోగాన్ని ద్వేషించు రోగిని కాదు, క్షయ వ్యాధిని క్షమించడం తథ్యం క్షయరోగిని బ్రతికించడం,మన ధర్మం, క్షయ వ్యాధి వ్యక్తిగత సమస్య కాదని, అది సామాజిక సమస్య అని, క్షయ వ్యాధికి సమగ్రమైన చికిత్స డాట్స్ అని లేనిచో అది ముదిరిన వ్యక్తికి పరాకాష్ట అని, నినాదాలతో ర్యాలీ ద్వారా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. అటు తర్వాత ములుగు ప్రధాన ఆస్పత్రి మీటింగ్ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ ప్రజలను చైతన్యవంతులను చేసేందుకే ఈ ర్యాలీ ఉద్దేశమని, గ్రామస్థాయిలో ప్రజలకు క్షయ వ్యాధి వ్యాప్తి, వ్యాధి నిర్ధారణ ,వ్యాధికి చికిత్స పట్ల అవగాహన కల్పించాలని, గ్రామాలలో గ్రామసభలు, విలేజ్ న్యూట్రిషన్ డే కమిటీ మీటింగ్లో ,శానిటేషన్ కమిటీ మీటింగ్లో ,విలేజ్ జాస్ మీటింగులలో క్షయ వ్యాధి పట్ల అవగాహన సభలను నిర్వహిస్తే గ్రామ ప్రజలకు టిబి వ్యాధి పట్ల అవగాహన ఏర్పడుతుందని వివరించారు. క్షయ వ్యాధి కలిగిన వ్యక్తి ఒక సంవత్సరానికి 10 మందికి క్షయ వ్యాధినీ వ్యాప్తి చేయగలడని,గాలి ద్వారా క్షయ వ్యాధి వ్యాపిస్తుందని, జ్వరము ,చాతి నొప్పితో కూడిన దగ్గు, తేమడ లో రక్తం పడటం, బరువు తగ్గడం, మొదలగు లక్షణాలు ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ఉచితంగా తెమడ పరీక్షలు, మందులను పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛాతి వైద్య నిపుణురాలు డాక్టర్. రాధిక, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. అనిల్, జనరల్ మెడిసిన్ నిపుణుడు డాక్టర్ .ఎం శ్రవణ్ కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ .ప్రేమ్ సింగ్, రాయినిగూడెం డాక్టర్ ప్రసాద్ ,డెమో సంపత్ ,అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, సామాజిక హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ప్రోగ్రాం సూపర్వైజర్స్ సురేష్ బాబు, వెంకట్ రెడ్డి, క్షయ వ్యాధి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పుల్లూరి సమ్మయ్య, రాజు, రమేష్, చంద్రమౌళి సూపర్వైజర్స్ దేవేందర్ ,నిర్మల మేరీ, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య కార్యకర్తలు, వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు తగ్గించాలని 27న బిజెపి ధర్నా

### అన్ని కాలనీల కమిటీల ప్రతినిధులు పాల్గొనాలని ఆహ్వానం



**బాలాపూర్, మార్చి 24 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెంచిన ఇంటి పనులు తగ్గించాలని బీజేపీ ఆధ్వర్యంలో ఈనెల 27న రిలే నిరాహార దీక్ష చేపట్టాలని నిర్ణయించినట్లు కార్పొరేషన్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్ లు తెలిపారు. ఈ మేరకు స్థానిక కనకదుర్గ కన్వెన్షన్ హాల్లో బీజేపీ ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి ఇంటి పన్నుల తగ్గింపు విషయంపై చర్చించారు. మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లకు ఇంటి పన్నులు తగ్గించాలని వినతి పత్రాలు అందించినా ఇంతవరకు స్పందించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామాన్యుల ఇంటి పన్నుల భారం తగ్గించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలో కార్పొరేషన్ పరిధిలోని అన్ని కాలనీల సంఘాలు, కమిటీల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్ జిల్లా నాయకులు మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు మోడల బాలకృష్ణ, ఏ భీమ్రాజ్ ,కీసర కృష్ణారెడ్డి, గౌరీశంకర్ నాయకులు జిల్లెల ప్రభాకర్ రెడ్డి, కిషోర్ ప్రవీణ్, అమర్నాథ్ రెడ్డి, గాజుల మధు, లతాశ్రీ, రజిని, కాసోజు అర్పిత, గడ్డం జగన్, జె.డి.కుమార్, నాగరాజు, శ్యాంసుందర్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల బంధువు రేవంత్ రెడ్డి





### శామీర్ పేట విజయోత్సవ ర్యాలీలో తోటకూర వజ్రేష్ యాదవ్

**శామీర్ పేట, మార్చి 24 (నిఘా న్యూస్):** మేడ్చల్ నియోజకవర్గం శామీర్ పేట మండలం తూంకుంత మున్సిపాలిటీ అంబేద్కర్ విగ్రహం నుండి దొంగల మైసమ్మ వరకు ఉమ్మడి శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గోని మహనీయుల విగ్రహాలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్, భీమిడి జైపాల్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పీసరి మైపాల్ రెడ్డి, శామీర్ పేట మండల అధ్యక్షులు వైస్ గౌడ్, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు సాయి పేట శ్రీనివాస్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ్, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ మెంబర్లు, యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు విధులపై విద్యార్థులకు అవగాహన



**నారాయణపేట, మార్చ్ 24 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కున్సి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పాఠ్యాంశంలో భాగంగా సోమవారం ఉదయం కృష్ణ పోలీస్ స్టేషన్ కు రావడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ ఎస్సై ఎస్ ఎం నావిడ్ పోలీస్ స్టేషన్లో పోలీసులు నిర్వహించే విధుల పైన అవగాహన కల్పించారు. పోలీసులు నిర్వర్తించే విధుల పైన, అత్యవసర సమయంలో డయాల్ 100 కాల్స్ పై, పోలీస్ స్టేషన్లో వైర్లెస్ కమ్యూనికేషన్ ద్వారా సమాచారం చేరవేసే విధానం, పోలీస్ స్టేషన్లో (5ఎస్ విధానం) ఆఫీస్ ఫైల్స్ క్రమబద్ధతిగా ఉంచే విధానం, జనరల్ డైరీ, ఎఫ్ ఐ ఆర్ ఏ విధంగా నమోదు చేస్తారని, ఎలాంటి కేసులు ఎక్కువగా వస్తాయి అని, పోలీస్ పెట్రోలింగ్ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు తీసుకుంటున్న చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగిపోతున్నందున సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయని విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు మీ ఇంటి పక్కల మీ బంధువులు స్నేహితులు సైబర్ క్రైమ్ గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. అలాగే బాల్య వివాహాలు, అపరిచిత వ్యక్తుల నుండి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని, సెల్ఫోన్ అధిక వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు, బాల కార్మిక వ్యవస్థ, పోలీస్ చట్టాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు చిన్నతనం నుండి చదువుపై శ్రద్ధ పెట్టి బాగా చదువుకోవాలని, ఉన్నత చదువులు చదివడం వల్ల మంచి ఉద్యోగాలు వస్తాయని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని తెలిపారు.



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఖమ్మం నగర 51 డివిజన్ కార్యదర్శిగా జ్వాల నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన మాట్లాడుతూ డివిజన్లో ఉన్న ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలతో పరిష్కరిస్తానని వారన్నారు. తనకు సహకరించిన సిపిఐ రాష్ట్ర జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

*-ఖమ్మం, మార్చ్ 24 (నిఘా న్యూస్):*

## జయప్రకాశ్ కు అవార్డ్ అందజేసిన డిఎంహెచ్ఓ సిద్దప్ప




**గద్వాల, మార్చి 24 (నిఘా న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ ఆర్. జయప్రకాశ్ కు జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ కె సిద్దప్ప ఉత్తమ అవార్డును అందజేశారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రం లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం లో జరిగిన ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ కార్యక్రమంలో జయప్రకాశ్ కు ఉత్తమ అవార్డుప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప మాట్లాడుతూ రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జయప్రకాశ్ పని చేశారని, టీబీ పట్ల ప్రజలకు అవగాహనా కల్పించడంలో విశేషకృషి చేశారని, టీబీ రోగులకు సకాలంలో టీబీ మందులను అందించి టీబీ నివారణకు కృషి చేశారని జయప్రకాశ్ ను కొనియాడారు. అందుకే ఉత్తమ అవార్డును ఇచ్చామని ఆయన అన్నారు. రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టీబీ సూపర్ వైజర్ జయప్రకాశ్ కు ఉత్తమ అవార్డు రావడం పట్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు, హెల్త్ సూపర్ వైజర్ హెలెన్, హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, స్టాఫ్ నర్స్ లు, ఏ ఎన్ ఎమ్ లు, ఆశా కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## అంబర్ పేట స్విమ్మింగ్ పూల్ ను అందుబాటులోకి తీసుకురండి

### స్విమ్మింగ్ పూల్ ముందు ఆందోళనకు దిగిన బిఆర్ఎస్ నేతలు




**అంబర్ పేట, మార్చ్ 24 (నిఘా న్యూస్):** వేసవికాలం ప్రారంభమైన అంబర్ పేట మున్సిపల్ మైదానంలోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్విమ్మింగ్ పూల్ ను ఇంతవరకు జిహెచ్ఎంసి అధికారులు అందుబాటులోకి తీసుకు రాకపోవడం పట్ల బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ అంబర్ పేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సిద్దార్థ్ ముదిరాజ్, సీనియర్ నాయకుడు ఉద్యమకారుడు కారంగుల లింగారావు ఆధ్వర్యంలో కార్యకర్తలు సోమవారం స్విమ్మింగ్ పూల్ గేటు ముందు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది మార్చి మొదటి వారంలోనే స్విమ్మింగ్ పూల్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే వారని తెలిపారు. ఈ ఏడాది మార్చి నెల మొదలై 25 రోజులు గడుస్తున్న ఇంతవరకు స్విమ్మింగ్ పూల్ ను అందుబాటులోకి తీసుకు రాలేదన్నారు. జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా స్విమ్మింగ్ పూల్ పరిసరాలు చెత్తాచెదారంతో నిండిపోయాయని, కొందరు ఈ స్థలాన్ని అక్రమ పార్కింగ్ వాడుకుంటున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి స్విమ్మింగ్ పూల్ వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

## మేడ్చల్ ప్రజావాణికి 99 ఫిర్యాదులు



**శామీర్ పేట, మార్చి 24 (నిఘా న్యూస్):** ప్రజావాణిలోనే కాకుండా ఎప్పుడైన అర్జీలు ఇవ్వడానికి వచ్చే దరఖాస్తుదారలతో గౌరవంగా వ్యవహారించి దరఖాస్తులు స్వీకరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం జిల్లా అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల సమస్యల అర్జీలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (99) ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ ప్రజావాణిలోనే ప్రజాభవన్ లో నిర్వహించిన ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టరు ఆదేశించారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం తెలియపరచాలని జిల్లా అధికారులను కలెక్టరు ఆదేశించారు. వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మీకోసంలో వినతులను అందజేసిన సిపిఎం బృందం

**మొవ్వ, మార్చి 24 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యల పరిశీలన నిమిత్తం సిపిఎం పార్టీ మొవ్వ మండలం కమిటీ బృందం మండలంలో 11 గ్రామాలను మార్చి 8 తేదీ నుండి 18 వరకు పర్యటన చేసి సమస్యలను అర్జీల రూపంలో ఈరోజు రైతులు గ్రామస్తులు పేదలు సంతకాలతో కూడి మీకోసం నందు సమర్పించడం జరిగినది. కోసూరు గ్రామంలో దళితపేట కు స్మశాన రోడ్డు నిర్మాణం, సంజీవ్ నగర్ పేటకు జిల్లా పరిషత్ రోడ్డు నిర్మాణం, ఎస్టి పేటలో అగ్ని ప్రమాదంలో కాలిపోయిన గృహాలను వెంటనే నిర్మించాలని, బీసీ పేటకు రోడ్డు నిర్మాణం చేయాలని, నిడుమోలు గ్రామంలో హై స్కూల్ నుండి జగనన్న కాలనీ వరకు జిల్లా పరిషత్ రోడ్డు నిర్మాణం చేయాలని, హై స్కూల్ వద్ద హైవే రోడ్డుకు డివైడర్ ఏర్పాటు చేయాలని, వీరాయిలంక గ్రామస్తులకు ఉన్న స్మశాన రోడ్డును అభివృద్ధి చేయాలని, ఐలూరు నుండి వచ్చే తాగునీరు అందరికీ అందించాలని, చినముత్తేవి గ్రామంలో 2018, 2005లో పట్టాలు ఇచ్చిన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, స్మశానం దగ్గర ఇచ్చిన స్థలాల కాక వేరే చోట ఇవ్వాలని, చినుముత్తేవి అయి నంపూడి డ్రైన్ పై ఉన్న వంతెన నిర్మాణం చేయాలని,అవిరిపూడి గ్రామ సెంటర్ నుండి కోసూరు వెళ్లే జిల్లా పరిషత్



రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, జిల్లా పరిషత్ రోడ్డు కింద మల్లా వారి వంటకాలు తూములు కుంగి పోయినా వాటి స్థానములో కొత్తగా ఏర్పాటు చేయాలని, పెదపూడి దళిత పేటకు స్మశాన రోడ్డు అభివృద్ధి చేయాలని, పద్దా రాయుడు తోట వద్ద ఉన్న యుప్పాయి కోడు మురుగు కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూడు తొలగించాలని, బట్ల పెనుమరు దళితుల సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని, మొవ్వ జగనన్న కాలనీలో రోడ్లు, విద్యుత్ సరఫరా చేయాలని తదితర సమస్యలపై నిడుమోలు, చిన్న ముత్తేవి, అవిరిపూడి, పెదపూడి, కోసూరు, పద్దా రాయుడు తోట, మొవ్వ సచివాలయాల్లో ఆయా గ్రామ కార్యదర్శులకు గ్రామస్తులు పార్టీ నాయకులు వినతి పత్రాలు అందజేశారు. మొవ్వ ఎమ్మార్వో కార్యాలయంలో స్పందన కార్యక్రమం నందు బట్ల పెనుమరు దళితులు డొంక పోరంబోకు భూములకు సాగు పట్టాలు ఇప్పించాలని అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు శీలం నారాయణరావు, ఉప్పలపు వెంకటాద్రి, కాకి రాజశేఖర్, కొడాలి శ్రీనివాసరావు, మద్దుల బసవరావు, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, ఐనంపూడి వెంకటేశ్వరరావు, కొనకళ్ల రాంబాబు, పామర్తి శీను, మాదాసు నాగులు, వెంకటేశ్వరమ్మ, బత్తిన రామచంద్రరావు, ఆయా గ్రామస్తులు మాగంటి రామకృష్ణ, దిమ్మిటి వేణుబాబు,కొలుసు వీరబాబు, శివ, ఏనుగు నవీన్ కుమార్, దుర్గారావు, రామకృష్ణ, నారగం నాగరాజు, కొత్త సీతాదేవి, భాగ్యలక్ష్మి, ఏడుకొండలు, ఆదిశేషు, సురేష్, శ్రీదేవి, వెంకటేశ్వరమ్మ, సుబ్బారావు, పండు, తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని అంబర్ పేట్ డివిజన్ ఓవైసీ నగర్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్, ఇన్స్పెక్టర్ అశోక్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు చేస్తూ తమకు తోచిన విధంగా పేద ప్రజలకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. కులమతాలకు అతీతంగా హిందూ,ముస్లిం సోదరులు తమ తమ పండగలను ఆహ్లాదకరమైన వాతావరణములో సంతోషంగా కలిసి మెలసి జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, నాయకులు అఫ్రోజ్ పటేల్, అమీర్, మోసిన్, సంతోష్ చారి, ఇంద్ర, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

*–అంబర్ పేట, మార్చ్ 24 (నిఘా న్యూస్):*

## రౌడీషీటర్లకు వరంగల్ ఏసిపి కౌన్సిలింగ్



**వరంగల్, మార్చి 24 (నిఘా న్యూస్):** పండగలు సమీపిస్తున్న వేళ నగరంలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీస్ శాఖ అందులో భాగంగా సోమవారం నగరంలోని రౌడీషీటర్స్ కు కౌన్సిలింగ్ నిర్వహించిన వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ రంజాన్ ఉగాది శ్రీరామనవమి పండుగలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ఎవరు వ్యవహరించిన చర్యలు కట్టిన తరంగా ఉంటాయని హెచ్చరించిన ఎసిపి నందిరాం. ముఖ్యంగా రౌడీ షీటర్స్ సత్ప్రవర్తనతో ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా ఉండాలని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన ఎసిపి నందిరాం.

## జిహెచ్ఎంసి కాంట్రాక్టర్లతో అధికారుల రింగ్

**బిల్లు పెట్టు పైసలు కొట్టు: కొనసాగుతున్న దందా**

**తిలక్ నగర్ చౌరస్తాలోని మ్యాన్ హెూల్ తరచూ రిపేర్లు**



**అంబర్ పేట, మార్చ్ 24 (నిఘా న్యూస్):** తిలక్ నగర్ చౌరస్తాలో ప్రధాన రహదారిపై ఉన్న వరద నీటి కాలువకు సంబంధించిన మ్యాన్ హెూల్ ఆరు నెలలకు ఒకసారి భూమిలోకి కుంగిపోవడం దానికి జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు మరమ్మతులు చేయించడం అనుమానాలకు తావిస్తుంది. ప్రధానంగా నిర్మాణంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం కాంట్రాక్టర్లు నాణ్యతను పాటించకపోవడం వల్లనే మ్యాన్ హెూల్ తరచూ పాడైపోయి కుంగిపోతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల జిహెచ్ఎంసి ఖజానాకు నష్టం వాటిల్లుతోందన్నారు. అదేవిధంగా ప్రధాన రహదారిపై ఉన్న ఈ మ్యాన్ హెూల్ రిపేరు చేసిన కొద్ది కాలానికి భూమిలోకి కుంగిపోతుండడంతో వాహనాల రాకపోకలకు సైతం తీవ్ర ఇబ్బందిగా మారిందని వారు అంటున్నారు. తరచూ పాడైపోతున్న మ్యాన్ హెూల్ కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు అందులో పడి గాయాల పాలవుతున్నారని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి నాణ్యత పాటించే దిశగా కాంట్రాక్టర్ కు ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## అనుమానాస్పదంగా యువకుడి ఆత్మహత్య



**అంబర్ పేట, మార్చ్ 24 (నిఘా న్యూస్):** అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అంబర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ప్రేమ్ నగర్ కు చెందిన ఎన్. రోహిత్ నాయక్ (29) సోమవారం తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న అంబర్ పేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చుడానికి తరలించారు. రోహిత్ మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. అయితే రోహిత్ ఎడమ వైపు ఛాతిపై ఉన్న గాయాల పై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం ఆయన మరణానికి అసలు కారణాలు తెలియవస్తాయని పోలీసులు తెలిపారు.

# మెన్ అండ్ ఉమెన్ బాడీ బిల్డింగ్ పోటీలు

**శారీరక సౌష్టవంతో పాటు**

**దేహ దారుఢ్యం అవసరం: డాక్టర్.వై.ప్రవీణ్**



**తిరుపతి, మార్చి 24 (నిఘా న్యూస్):** మెన్ అండ్ ఉమెన్ బాడీ బిల్డింగ్ పోటీలు వల్ల పురుషులతో పాటు మహిళల్లో శారీరక సౌష్టవంతో పాటు దేహదారుఢ్యానికి ఉపయోగపడుతుందని గోల్డెన్ ఇండియా బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు, తిరుపతి ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై. ప్రవీణ్ అన్నారు .సోమవారం యూత్ హాస్టల్ నందు తిరుపతి జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా తిరుపతి జిల్లా సంయుక్తంగా ఏడవ పురుషుల బాడీ బిల్డింగ్ మరియు మహిళల బాడీ బిల్డింగ్ అలాగే పురుషుల మోడలింగ్ మహిళల మోడలింగ్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోల్డెన్ ఇండియా బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు, తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెన్ ఫిజిక్, విమెన్ ఫిజిక్ పోటీలు జరగడం వలన పురుషులు మహిళల్లో అవగాహన పెరిగి వారి శారీరక సౌష్టవంతో పాటు దేహదారుధ్యానికి కూడా ఉపయోగపడుతుందని అన్నారు. మెన్ ఫిజిక్, ఉమెన్ ఫిజిక్ విభాగాల్ని బాడీ బిల్డింగ్ అసోసియేషన్ లో చేర్చడం అభినందనీయమని అన్నారు. బాడీ బిల్డింగ్ పోటీలలో ఎస్ మనీ, ప్రసన్న కుమార్ రెడ్డి ఆదినారాయణ నవీన్ రోహిత్ విగ్నేష్ విజేతగా నిలిచారు. మెన్ మోడలింగ్ నందు ఆదిత్య విమెన్ మోడలింగ్ నందు నికిత, గాయత్రి, భావన, సిమ్రాన్, విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శివప్రసాద్, అధ్యక్షులు ఈశ్వర ప్రకాష్, రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ కే.రామచంద్ర, యోధ గ్రూప్ చైర్మన్ బి.ఎన్.ఆర్ యోగేష్, ఒలంపిక్ స్టేషన్ మిస్ యూనివర్స్ విమెన్ ఫిజిక్ సాయక్ హజ్ రూమ్ (బాంబే )సెక్రెటరీ ఆర్ శ్రీధర్ అసోసియేషన్ సభ్యులు జి.హరి , పి.నివేదిత తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. బర్కత్ పురలోని బిజెపి కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలలో పార్టీ నాయకులు వనం రమేష్, కృష్ణ గౌడ్, ఎక్కాల నందు, ముఖేష్ గౌడ్, ఎక్కాల కన్నా, వర్కాల కృష్ణ, సతీష్ ముదిరాజ్ తదితరులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

*–అంబర్ పేట, మార్చ్ 24 (నిఘా న్యూస్):*

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 59 వినతులు

**తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి, మార్చి 24 (నిఘా న్యూస్):** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 59 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 8 మంది తమ సమస్యలు తెలుపగా, 51 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ , కార్పొరేటర్ రాధాకృష్ణ పాల్గొని పెండింగ్ లో ఉన్న టి.డి.ఆర్. బాండ్లు వెంటనే మంజూరు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టిటిడి పరిపాలనా భవనం పక్కన వేసిన రోడ్డున పూర్తిగా వేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని, టీడీఆర్ బాండ్లు ఇప్పించాలని, ఇండ్ల కొరకు డబ్బులు కట్టామనీ %ఖ% డబ్బులు ఇప్పించాలని, పద్మావతి నగర్ లో నీటి వసతి కల్పించాలని, తమ స్థలంలో నిర్మించుకున్న ప్రహరిని ఎటువంటి నోటీసులు లేకుండా తొలగించారని, తన భర్త మునిసిపల్ వాహనం ప్రమాదంలో మరణించారని తనకు న్యాయం చేయాలని, వినాయక స్వామి గుడి నిర్మాణం చేస్తుంటే ఆటంకం కల్పిస్తున్నారని, కొత్తపల్లి నలంద స్కూల్ ప్రాంగణాన్ని నలంద నగర్ గా పేరు మార్చాలని, నగరంలో నీటి వ్యాపారం ఎక్కువ కావడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నాయని ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారని తెలిపారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగులకు పాల్పడి ప్రాణాల మీదకు తెచ్చుకోకండి

**పోలీస్ కమిషనర్ డాక్టర్.బి.అనురాధ**



**సిద్దిపేట, మార్చి 24 (నిఘా న్యూస్):** ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకొండి బెట్టింగ్స్ పెట్టి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోకండి. కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగితే చివరకు ఆత్మహత్య చేసుకుంటే కుటుంబాలు రోడ్డున పడతాయి. జాగ్రత్త, పెద్దలకు సూచన ఈ మ్యాచులు ప్రారంభం అయ్యాక మీ పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం నడుస్తున్న ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో చాలామంది యువత ఈజీగా డబ్బులు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడటం జరుగుతుంది. యువత బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, తమ కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. యువత ఆలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ బెట్టింగ్ పై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఏర్పాటు చేయాలని పిల్లలు ప్రతి రోజూ వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని సూచించారు. పిల్లలు యువకులు ఎక్కడికి వెళుతున్నారు ఏం చేస్తున్నారు, తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి. క్రికెట్ మ్యాచ్ ప్రారంభమైన తర్వాత పిల్లల్లో ఏదైనా మార్పు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. యువకులు క్రికెట్ బెట్టింగ్ మాయలో పడవద్దని జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. క్రికెట్ బెట్టింగ్ పాల్పడం కూడా అత్యంత ప్రమాదకరం, నేరం అని వినోదం కోసం ఆడే ఆటను వినోదముగానే చూడాలనీ, అంతే కాని ఇలాంటి వాటిలో ఇరుక్కొని యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్ పట్ల, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా నిర్వహించిన, కార్యక్రమాలకు పాల్పడిన వెంటనే డయల్ 100 లేదా సిద్ధిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కూకట్ పల్లిలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం




**కూకట్ పల్లి, మార్చి 24 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో కూకట్పల్లిలోని రాందేవ్ రావ్ హాస్పిటల్లో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం 2025 నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యదితిగా పాల్గొన్నారు. డి ఎం హెచ్ ఓ డాక్టర్ సి ఉమా గౌరీ ప్రసంగిస్తూ జిల్లాలో ఆరు టీబీ యూనిట్ సెంటర్లు, 26 డిసిగ్నేటెడ్ మైక్రోస్కోపీ సెంటర్లు ఆరు ట్రూ నాట్ సెంటర్లు ఒక సి బి నాట్స్ సెంటర్లో ఉచితంగా తెమడ పరీక్షలు నిర్వహించబడుతున్నాయని, వ్యాధి నిర్ధారణ అయినవారికి ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచిత టీబీ మందులని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు, క్షయ వ్యాధి సోకిన వారికి రూపాయలు వెయ్యి డైరెక్ట్ బెనిఫిట్స్ ట్రాన్స్ఫర్ పోషక ఆహార నిమిత్తమై ఇస్తున్నామని అలాగే కొత్తగా 4 ట్రూ నాట్ సెంటర్లను జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నర్సింగ్ స్టూడెంట్స్ క్షయ నివారణ సిబ్బంది ఆశాలు హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ క్షయ వ్యాధిపై అవగాహన కల్పించి ప్రాథమిక దశలోనే అనుమానితులను గుర్తించి దగ్గర్లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో తెమడ పరీక్ష చేయించి త్వరితగతిన మందులు అందించమని సిబ్బంది ఉద్దేశించి మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేయడం జరిగినది. అలాగే జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్రీదేవి నర్సింగ్ స్టూడెంట్స్ ఆశాలు క్షయ నివారణ సిబ్బందితో క్షయ వ్యాధి నిర్మూలనకు తోడ్పడతామని ప్రతిజ్ఞ చేయించారు. మెరుగైన సేవలు అందిస్తూ ఈ ప్రోగ్రాం ని నడిపిస్తున్న సిబ్బందికి పురస్కారాలను అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మల్కాజ్గిరి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శోభరాజ్, జిల్లా ఎన్టిపి ప్రోగ్రాం ఆఫీసర్ డా వై శ్రీదేవి, డి ఐ ఓ డాక్టర్ కౌశిక్, స్థానిక కార్పొరేటర్ పి శిరీష బాలానగర్ వైద్యాధికారి డాక్టర్ పద్మావతి, డాక్టర్ మమత డాక్టర్ మౌనిక, డాక్టర్ కమలాకర్ మెడికల్ డైరెక్టర్ రామ్దేవరావు హాస్పిటల్, డాక్టర్ అర్చన ప్రిన్సిపల్ కుముదినీ దేవి నర్సింగ్ కాలేజ్,
తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరలను ఎస్టీ జాబితాలో కలపాలి

- **ప్రభుత్వాలు మారినా మారని వడ్డెరల జీవితాలు**
- **వడ్డెర సేవా సంఘం జాతీయ అధ్యక్షులు డా.వెంకటేష్ మౌర్య**



**కుత్బుల్లాపూర్, మార్చి 24 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా మారని వడ్డెర జీవితాలు సోమవారం కొంపల్లి ప్రాంతంలోని రాష్ట్ర కార్యాలయంలో వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి భారతీయ వడ్డెర సేవ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ మౌర్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో వడ్డెర్ల జన్మ హక్కు ఎస్టి కోసం మనము ఎలా ముందుకు వెళ్లాలి ఈ వడ్డెర ఉద్యమాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలని రిజర్వేషన్ కోసం ప్రసంగించారు. దేశంలో 18 రాష్ట్రాల్లో వడ్డెరులు రిజర్వేషన్లు పొందుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో బీసీలుగా వెనుకబడి పోయారని మరి ఆయా రాష్ట్రాల్లో రిజర్వేషన్ పొందిన మనము ఈ రాష్ట్రంలో కూడా మనకు రిజర్వేషన్ కావాలని ఆంధ్ర రాష్ట్రంలో ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం వడ్డెరలను ఎస్టీలో జాబితాలో కలుపుదామని అధికారికంగా ప్రకటించడం జరిగిందన్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం వడ్డెరలను ఎస్టీలుగా గుర్తించి కమిషన్ వేయించి అసెంబ్లీలో బిల్లు తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించినట్లయితే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి వడ్డెర్ల బిల్లు పాస్ అయ్యేవిధంగా చూస్తానని డాక్టర్ వెంకటేష్ మౌర్య తెలిపారు. ఇకపై నుండి రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో కార్యచరణ ఉదృతం చేయాలని ఆదేశించారు.రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి జిల్లా తిరుగుతూ అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు జిల్లా సభలు ఏర్పాటు చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంపంగి ప్రభాకర్, రాష్ట్ర యువజన అధ్యక్షులు కొమ్మరాజుల శేఖర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దేరంగుల రూప మహేశ్వరి, జాతీయ నాయకులు మక్కల హనుమంతు, జిల్లా నాయకులు రాము, తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట జిల్లా ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను ఉట్కూరు పోలీసులు అవుసులోనిపల్లి గ్రామ శివారులో ఇసుక లోడ్ తో ఉన్న ట్రాక్టర్ ను పట్టుకోనీ పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని కమ్ డ్రైవర్ సాల రాము పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు తెలిపారు.

*–నారాయణపేట, మార్చ్ 24 (నిఘా న్యూస్):*




## డిగ్రీ కళాశాలలో... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సు ప్రారంభం

**ఉప్పల్, మార్చ్ 24 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం తరపున కృత్రిమ మేధ (పరిచయం) ఉపకరణాలు (ఎ.ఐ పరిచయం ఎఐ టూల్స్) అనే నెల రోజుల సర్టిఫికేట్ కోర్స్ ప్రారంభించడం జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సర్టిఫికేట్ కోర్స్‌ని ప్రారంభిస్తూ విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఉద్గమిస్తున్న రంగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కృత్రిమ మేధ ఉందని పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులు తమ విద్య ఉపాధి అవకాశాల కోసం ఏఐని తగు జాగ్రత్తలతో వాడాలని సూచించారు. కోర్సు సమన్వయ కర్త, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.ఎస్ యమున, కోర్స్ పాఠ్య ప్రణాళికని, కోర్స్ లక్ష్యాలను వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐక్యూఏసి సమన్వయ కర్త డా.ఎ.రవిప్రసాద్, అకడమిక్ కోర్డినేటర్ కె.గీత, డా.సి.హెచ్ సత్యనారాయణ, డా.జి.తిరుపతయ్య, పి.విజయ్ కుమార్ ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొని ప్రసంగించారు.

## గట్టు మైసమ్మ ఆలయ భూమిని కాపాడండి

### ఘట్కేసర్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి

**ఘట్‌కేసర్, మార్చి 24 (నిఘా న్యూస్):** ఘట్ కేసర్ గట్టు మైసమ్మ ఆలయ భూమిని కాపాడాలంటూ ఘట్ కేసర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి లో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుకు ఫిర్యాదు చేశారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ ప్రజలకు ఆరాధ్య దైవమైన శ్రీ గట్టు మైసమ్మ తల్లి ఆలయానికి సంబంధించిన భూమిని కాపాడాలని కోరుతూ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. కాకతీయ బిల్డర్స్ వారు సింగరాయి గుండ్లను తొలగించారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గట్టు మైసమ్మ ఆలయం వద్ద గల గుండ్లను కూడా ప్రమాద స్థాయికి చేరుకున్నాయని, రాత్రింబవళ్లు భారీ పేలుళ్ల ప్రభావం వల్ల భక్తులకు నానా ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించేలా నిర్వహిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆలయానికి సంబంధించినటువంటి భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్నట్లు వారు పేర్కొన్నారు. దీంతో ఆలయ భూమిని రక్షించాలని కొంప్రదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు కొన్ని మాధవి, మమతా శర్మ, నాయకులు గార్లపాటి భాను ప్రకాశ్ రెడ్డి, యువమోర్చా నాయకులు అనిల్ గౌడ్, పవన్ సింగ్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రైటర్ల వద్ద

# ధరల పట్టి ఏర్పాటు చేయాలి

- అమాయకుల నుండి అధిక మొత్తం దోపిడీ చేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు
- అవినీతికి పాల్పడే అధికారులను సస్పెండ్ చేయాలి
- ప్రభుత్వ ఫీజుకు మించి వసూళ్లు చేసే డాక్యుమెంట్ రైటర్ల లైసెన్సులు రద్దు చేయాలి

**మోత్కూరు, మార్చి 24(నిఘా న్యూస్):** జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టికలు ప్రజలకు తెలిసేలా కార్యాలయాలలో, డాక్యుమెంట్ సెంటర్లలో బోర్డులు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మోత్కూర్‌లో పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు.మోత్కూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అధిక వసూళ్లకు పాల్పడుతున్న అధికారులపై, డాక్యుమెంట్ రైటర్లపై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ధరల పట్టికలు లేకపోవడంతో డాక్యుమెంట్ రైటర్లు, కార్యాలయ సిబ్బంది కుమ్మకై ప్రభుత్వానికి చెల్లించ వలసిన రుసుం కంటే ఎక్కువగా ప్రజల వద్ద వసూలు చేస్తూ తమ ఇష్టానుసారంగా అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అవినీతికి పాల్పడే కార్యాలయ సిబ్బందిపై, వారికి సహకరించే డాక్యుమెంట్ రైటర్ల పై, అవినీతి నిరోధక శాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తే కార్యాలయాల్లో అవినీతికి చెక్ పడే అవకాశం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వేలాది రూపాయలు వేతనాలు తీసుకునే ప్రభుత్వ ఉద్యోగులు తమ వృత్తిలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ సామాన్య ప్రజానీకం నుండి లంచాలు తీసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, మెతుకు అంజయ్య తదితరులు ఉన్నారు.




# టెంపుల్ కారిడార్‌గా అలిపిరి కొండలు

- దాదాపు రూ.5,400 కోట్లతో 2025-26 బడ్జెట్
- గ్రామీణ ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం నూతన ట్రస్టు
- తిరుపతి గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు
- హాజరైన టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు బోర్డు సభ్యులు



**తిరుమల, మార్చి24 (నిఘా న్యూస్):** టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం సోమవారం తిరుమలలో జరిగింది. తిరుమలలోని అన్నమయ్య భవనంలో బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో టీటీడీ బోర్డు సభ్యులు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2025–26 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. గతేడాది రూ. 5,141.74 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన టీటీడీ ఈ ఏడాదికి దాదాపు రూ.5,400 కోట్లతో పెట్టింది. ఇప్పటికే సిద్ధం చేసిన 30కి పైగా అజెండా అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై న వీక్షించడంతో పాటు ముడిసరుకుల కొనుగోళ్లు, ఇంజనీరింగ్ పనులకు నిధుల కేటాయింపులపైనా సమావేశంలో తీర్మానాలు చేశారు. తిరుపతి గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేస్తుంది. సీఎం సూచన మేరకు గ్రామీణ ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం నూతన ట్రస్టు ఏర్పాటుపై నిర్ణయం తీసుకోనున్నారు. ప్రైవేటు బ్యాంకుల్లోని టీటీడీ డిపాజిట్లను జాతీయ బ్యాంకుల్లో డిపాజిట్ చేసేందుకు నిపుణుల కమిటీ సిఫారసులపైనా చర్చించారు. ఇక వేసవి సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపైనా చర్చించారు. అలిపిరిలో కొండలను అనుకుని ప్రైవేటు నిర్మాణాలు లేకుండా టెంపుల్ కారిడార్‌గా చేసే అంశంపైనా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఈవో శ్యామల రావు, జేఈవో, టిటిడి పాలక మండలి సభ్యులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో కలిపిన... తండాలను గ్రామపంచాయతీగా మార్చాలి

### అసెంబ్లీలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు



**వరంగల్, మార్చి 24 (నిఘా న్యూస్):** వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో ఉన్న 13 తండాలను గ్రామ పంచాయతీగా మార్చాలని తండాలలోని గిరిజన ప్రజలు నిత్యం నా కార్యాలయం చుట్టూ తిరుగుతూ వినతిపత్రం అందజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తండాలను మున్సిపాలిటీగా చేసింది. తండావాసులు నేను గెలిచిన నాటి నుంచి మాకు గ్రామ పంచాయతీగా చేయాలని వినతి పత్రాలు అందజేయగా నేను పలుమార్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి, వరంగల్ జిల్లా కలెక్టర్ దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లడం జరిగింది. దీనిపైన మంత్రి త్వరలోనే స్పందించి వారిని మున్సిపాలిటీ నుంచి గ్రామ పంచాయతీ గా మార్చి వారి సమస్యను పరిష్కరించాలని అసెంబ్లీ సాక్షిగా మంత్రిని కోరిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.

# భూములు తీసుకుంటామంటే ఫోర్త్ సిటీకి వ్యతిరేకం

- మహేశ్వరం మండలాన్ని పోర్ట్ సిటీలో కలపాల్సిందే
- కానీ రైతుల భూములు ఇచ్చే ప్రసక్తి లేదు : బిజెపి



**మహేశ్వరం, మార్చి 24(నిఘా న్యూస్):** బిజెపి మహేశ్వర మండల శాఖ ఆధ్వర్యంలో ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలాన్ని కలపాలంటే రైతుల భూములు ఇస్తేనే తీసుకుంటామన్న ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలపై బిజెపి మండల అధ్యక్షుడు, నాయకులు పాపయ్య గౌడ్ సుదర్శన్ యాదవ్ సుదర్శన్ రెడ్డి వెంకటేష్ అనంతయ్య గౌడ్ శ్రావణ్ మాధవాచారి తదితరులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మహేశ్వరం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యాదిష్ మాట్లాడుతూ మహేశ్వరం మండలాన్ని కలపడానికి మేమంతా ఏకీభవిస్తున్నాం కానీ రైతుల భూములు తీసుకుని ఫోర్తు సిటీలో కలుపుదాం అంటే మాత్రం మేము దానికి వ్యతిరేకమని తెలిపారు. అనంతరం మహేశ్వరం మండలాన్ని మహానగరంగా చేస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి మహానగరాన్ని వదిలిపెట్టి కేవలం రెండు గ్రామాలను తీసుకోవడం ఫ్యూచర్ సిటీలో కలపడం వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇటీవల మండల పరిధిలోని అన్ని పార్టీలతో కలిసి జేఏసీగా ఏర్పాటై మహేశ్వరం మండలాన్ని మొత్తాన్ని ఫోర్త్ సిటీలో కలపాలని ఏకగ్రీవం నిర్ణయం తీసుకున్నామన్నారు. బిజెపి సంపూర్ణ మద్దతు ఇచ్చింది అన్నారు. కానీ రైతుల భూమిని తీసుకుంటానంటే మేము ఫోర్త్ సిటీకి వ్యతిరేకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటీ శాఖ మంత్రి సుధీర్ బాబు దీని విషయంలో పునసమీక్ష చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం పాపయ్య గౌడ్ మాట్లాడుతూ మహేశ్వర మండలాన్ని అభివృద్ధి చేయాలని చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని తేలిపోయిందన్నారు. రేవంత్ రెడ్డి కుటుంబానికి సంబంధించి వేల ఎకరాలు భూములు ఉన్నాయన్నారు. అలాగే హరీష్ రావు సంబంధించి వందల ఎకరాలు కవితకు, కేటీఆర్ కు, కేసిఆర్ కు, రామేశ్వరరావు కు వేల ఎకరాలు ఉన్నాయి అన్నారు. వాళ్లందరి భూములను వదిలిపెట్టి పేద వాళ్లయిన రైతుల భూముల వద్దకి వస్తే మాత్రం ఊరుకునేది లేదన్నారు. నాగిరెడ్డిపల్లి తిమ్మాపూర్ ,రాచలూర్ తదితర ప్రాంతాలలో 30 వేల ఎకరాలు ఇప్పటికే సేకరించారన్నారు. కష్టపడితే గాని కడుపు నిండని రైతుల జోలికి వస్తే మాత్రం ఊరుకోమన్నారు. అనంతరం సుదర్శన్ యాదవ్ మాట్లాడుతూ రైతుల పొలాలు తీసుకుంటామంటే మహేశ్వర మండలాన్ని పూర్తి సిటీలో కలపడానికి తాము వ్యతిరేకమన్నారు. మహేశ్వరం మండల పరిధిలోని తుమ్మలూరు, మొహబత్ నగర్ రెండు గ్రామాలనే ఫోర్త్ సిటీలో తీసుకోవడంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. పూర్తిగా తీసుకోవాలని ఉద్దేశంతో జేఏసీ ఏర్పాటు చేసి అంతా ముక్తకంఠంగా ఓ నిర్ణయానికి రావడం జరిగింది అన్నారు. జేఏసీ తరఫున పోరాటం చేస్తున్నామన్నారు. రైతులకు అరకొరగా ఉన్న పొలాలను ఫ్యూచర్ సిటీలో కలిపినట్లయితే వ్యతిరేకిస్తామన్నారు. రైతుల జోలికి వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ చూస్తూ ఊరుకోమన్నారు. ప్రభుత్వానికి తమ తడాఖా చూపిస్తామన్నారు. ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు మహేశ్వరం మండల పరిధిలోని అంశాన్ని మరొకసారి పునః పరిశీలించాలని కోరారు.

# కుల గణన జరగకుండా వర్గీకరణ ఎలా చేస్తారు

- మాలల ఓట్లతో గెలిచిన బాబుకు గుణపాఠం తప్పదు
- దేశంలో ఎక్కడా లేని విధంగా తెలుగు రాష్ట్రాల్లోనే అమలు
- కులంలో చిచ్చు పెట్టడానికి కుట్ర
- మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరు చెంగయ్య




**శ్రీకాళహస్తి, మార్చి 24 (నిఘా న్యూస్):** జనాభా లెక్కలు తీయలేదు. కులగణన జరగలేదు. అయినా కుల విభజన ఏలా చేస్తారని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరు చెంగయ్య ప్రశ్నించారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీవర్గీకరణ పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. జనాభా లెక్కలు, కులగణన జరిగి పదేళ్లు గడిచింది. ప్రస్తుత లెక్కలు తీయక ముందే ఏ అధికారంతో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడానికి ముందుకొస్తారని నిలదీశారు. ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన ఒప్పందం మేరకు ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ అమలును తెరమీదకు తెచ్చారని ఆరోపించారు. పార్లమెంటులో మాత్రమే చట్టం చేసే హక్కు ఉందని తప్ప ఇంకెక్కడా లేదన్నారు. ప్రధాని మోదీ కనుసన్నల్లోనే సాగుతున్న వర్గీకరణ కుట్రలకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నడుస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు సుప్రీం కోర్టు తీర్పునకు అనుగుణంగా దేశంలో ఎక్కడా లేని విధంగా దక్షిణాదిలో కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే ఎందుకు ఎస్సీ వర్గీకరణకు ఉత్సాహం చూపారని ప్రశ్నించారు. వర్గీకరణతో ఎస్సీల్లోని మాలలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యధిక జనాభా కలిగిన మాలలను తక్కువ శాతం చూపడంలోనే కుట్ర కనిపిస్తోందన్నారు. మాలల ఓట్లతోనే ఎప్పుడూ లేని సీట్లను దక్కించుకుని విభజన ద్వారా ఎస్సీలలో చిచ్చు పెట్టడానికి కుట్ర చేస్తురని పేర్కొన్నారు. ఈ కుట్రలు, కుతంత్రాలకు తలొగ్గే పరిస్థితి లేదన్నారు. మాలల సత్తా ఏమిటో చూపించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మాలలను చైతన్య పరచి మహా ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా పునరాలోచించుకుని జనాభా లెక్కలు తీసి, కులగణన జరిగిన తర్వాత ఆ ప్రాతిపదికన అమలు చేయడం ద్వారా సమన్యాయం పాటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మాలల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. నాడు వర్గీకరణ చేయమని మాట ఇచ్చిన చంద్రబాబు రాష్ట్ర విభజన అనంతరం మాలల మద్దతుతో అధికారంలోకి వచ్చారని తెలిపారు. ఆ మాట ప్రకారం ఆ సమయంలో విభజన మాట ఎత్తని చంద్రబాబు ఇప్పుడు ప్రధాని మోదీ సూచనలతో ముందుకు కదిలారని చెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మాలల సత్తా చూపించి ఎికికక్కడ మాల వాడల్లో తిరగనీయకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ వర్గీకరణను అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి చింతా రాజేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగిల ధర్మయ్య, దళిత మహాసేన రాష్ట్ర నాయకులు తలారి శ్రీనివాసులు, నాయకులు సుదర్శనరావు, అత్తివరం మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలను... బునాది గాని కాలువలోకి మళ్లించాలి

- బునాది గాని కాలువ పనులు ప్రారంభించి పూర్తి చేయాలి
- కాలేశ్వరం కాలువ ద్వారా గోదావరి జలాలను బునాది గాని కాలువలోకి మళ్లించాలి
- సిపిఎం బైక్ యాత్ర, తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

**వలిగొండ, మార్చి 24(నిఘా న్యూస్):** వలిగొండ బునాది గాని కాల్వ పనులను వెంటనే ప్రారంభించి కాలేశ్వరం కాలువ ద్వారా గోదావరి జలాలను తీసుకువచ్చి వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు సాగు నిరందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సోమవారం పునాది గాని కాల్వపనులను నువెంటనే ప్రారంభించి పూర్తి చేసి కాలేశ్వరం కాలువ ద్వారా గోదావరి జలాలను బునాది గాని కాలువలోకి వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి మళ్లించాలని ప్రస్తుతం మండల వ్యాప్తంగా ఎండిపోయిన వేయి ఎకరాల పంట పొలాలకు చెందిన రైతులకు ఎకరానికి 30 వేల రూపాయల పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేస్తూ తుర్కపల్లి గ్రామంలో బైక్ యాత్ర ప్రారంభించి మొగిలిపాక, కేర్చిపల్లి, పులిగిల్ల సుంకిశాల మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు చేరుకొని అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముట్టడిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా బునాది గాని కాలువ పనులు ఉన్నాయని పాలకులు ఎందరో మారిన కాల్వ తీరు మాత్రం మారలేదన్నారు. 2006లో శంకుస్థాపన చేసి 18ఏళ్లు గడుస్తున్న నేటికీ అతిగతి లేకపోవడం రైతులకు సాగునీరు అందించలేని పరిస్థితులు దాపురించయన్నారు. బీబీనగర్ మండలం మక్త అనంతరం నుండి అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు 98.64కిలోమీటర్ల కాలువ తీయాల్సి ఉండగా కేవలం నేటికీ 34కిలోమీటర్లు మాత్రమేపై పైన తవ్వి వదిలేశరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండుసార్లు టిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పరిస్థితి ఐదు సార్లు ప్రభుత్వాలు మారిన కాల్వ మాత్రం పూర్తి చేసి రైతులకు నీరు అందించిన పరిస్థితులు లేవన్నారు. ఇటీవల కాలంలో 260కోట్లతో కాల్వ పూర్తి కోసం ప్రతిపాదనలు పంపినట్టు బడ్జెట్లో నిధులు విడుదల చేస్తున్నట్లు జరిగిన ఇది ప్రచారానికి తప్ప కార్యచరణ చేపట్టలేకపోయారన్నారు. వలిగొండ మండలంలో 10గ్రామాలకు ఈ కాల్వ ద్వారా సాగునీరు అందే అవకాశం ఉన్నప్పటికీ నీరందక ఈ సంవత్సరం సుమారు మండల వ్యాప్తంగా వెయ్యి ఎకరాల పంట నష్టం జరిగిందని పంట నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 30వేల రూపాయల పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బునాది గాని కాలువ పనులను వెంటనే ప్రారంభించి వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి పూర్తిచేయాలని ఈ కాలువపై భాగం నుండి వెళ్తున్న కాలేశ్వరం కాలువ ఎర్రంబెల్లి ఏడుమోట్ల బావి సరిహద్దులో తూమును ఏర్పాటు చేసి బునాది గాని కాలువలోకి గోదావరి జలాలను మళ్లించాలని పహిల్వాన్ పురం చెరువును మినీ రిజర్వాయర్‌గా మార్చి అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు సాగునీరును అందించాలని గోకారం చెరువును మినీ రిజర్వాయర్ గా మార్చి నార్కట్పల్లి మండలం వరకు గోదావరి జలాలను అందించాలని వలిగొండ చెరువును మినీ రిజర్వాయర్ గా మార్చి గోదావరి జలాలతో నింపి మోత్కూరు మండలం పాలడుగు వరకు గోదావరి జలాలను అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పనులను ప్రారంభించి పూర్తి చేయాలని భువనగిరి తుంగతుర్తి నకిరేకల్ ఎమ్మెల్యేలు పనులు పూర్తి చేసేందుకు వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు సాగునీరు అందించేందుకు శ్రద్ధ వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.




ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, కందడి సత్తిరెడ్డి,వాకిటి వెంకటరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు మొగిలిపాక గోపాల్, సిపిఎం మండల కమిటీ సభ్యులు చీర్క శ్రీశైలంరెడ్డి, కొండే కిష్టయ్య, కల్యారి రామచందర్, కర్ణకంటి యాదయ్య,బుగ్గ చంద్రమౌళి, దుబ్బ లింగం, కవిడే సురేష్, కల్యారి ముత్యాలు, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,సిపిఎం తుర్కపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పలుసం స్వామి, నాయకులు రాదారపు మల్లేశం, తుమ్మల సంజీవరెడ్డి, దొడ్డి బిక్షపతి, పల్సం లింగం, చేగురి నగేష్, వేముల నాగరాజు, ఏటెల్లి నరసింహ, లోడే మల్లేశం, బొక్క వెంకట్ రెడ్డి, కొండూరు సత్తయ్య, గూడూరు బుచ్చిరెడ్డి,చేగురి నరసింహ,పాక జయ రాములు,జక్కా రాఘవ రెడ్డి, నారి రామస్వామి, పోలేపల్లి స్వామి, మారబోయిన ముత్యాలు,వరికుప్పల శంకరయ్య, బందారపు ధనంజయ, వీరస్వామి, వేముల అమరేందర్, ఈర్ల రమేష్,దయ్యాల నరసింహ, మైసొల్ల నరేందర్, వేముల లక్ష్మయ్య, బత్తుల నరసింహ, పెద్ద బోయిన భీమరాజు, వడ్డెమాని మధు, సందెల శ్రీకాంత్, మారబోయిన ప్రశాంత్, వేముల నరసింహ, పోలేపల్లి ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఏడవ వేతన సవరణ బకాయిలు విడుదల చేయాలి

### ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను కలిసి వినతి పత్రం

### పార్లమెంట్ సభ్యులు ఈటల, కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**రాజేంద్రనగర్, మార్చి 24 (నిఘా న్యూస్):** అగ్రీ వర్సిటీ బోధన సిబ్బందికి కేంద్రం నుంచి రావలసిన ఏడవ వేతన సవరణ సంఘం ఎరియర్స్ ను విడుదల చేయించ వలసిందిగా కోరుతూ సోమవారం పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నేతృత్వంలో పార్లమెంట్ సభ్యుల ప్రతినిధి బృందం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.వర్సిటీ బోధన సిబ్బంది 7వ వేతన సవరణ సంఘం ఎరియర్స్ విషయంలో సహకరించమని వారికి కేంద్రం నుంచి రావలసిన 17.5కోట్ల రూపాయలను సెంట్రల్ గ్రాంట్‌గా విడుదల చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం వినతి పత్రాన్ని కూడ జతచేస్తూ వారు ఆర్థిక శాఖ మంత్రికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈటల రాజేందర్ తో పాటు ఇతర పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి,నగేష్ ఆర్థిక శాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. రాజేంద్రనగర్ తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ బి.విద్యాసాగర్ మాట్లాడుతూ యూనివర్సిటీ బోధన సిబ్బందికి, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సి, ఎరియర్స్ సెంట్రల్ గ్రాంట్ విషయంలో చొరవ తీసుకున్నందుకు ఈటల రాజేందర్ కి ఇతర పార్లమెంట్ సభ్యులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com